RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com
LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,229 | పేజీలు -12 | సోమవారం - 14 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## అక్రమార్కులకు ముకుతాడు వేసేందుకు
# బోను సిద్ధంగా ఉంది
### 22ఏ ఉమ్మడి రాష్ట్రం నుంచే అమల్లో ఉంది.. కొత్తగా పెట్టింది కాదు

- ధరణి పేరుతో భూముల దోపిడీ
- ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెలుగుచూసిన ఆధారాలు
- మేం నిషేధిత జాబితాలో ఒక్క ఎకరానూ కొత్తగా చేర్చలేదు
- ఇళ్లు నిర్మించుకుని దీర్ఘకాలికంగా ఉంటున్న వారిపై త్వరలో విధాన నిర్ణయం
- శాసనసభలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి




హైదరాబాద్: 'ధరణి పోర్టల్ పేరుతో గత పాలకులు ప్రభుత్వ భూముల దోపిడీకి పాల్పడ్డారు. నిషేధిత జాబితాలోని భూములను కొద్ది సమయంపాటు తొలగించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని తిరిగి ఆ జాబితాలో పెట్టేవారు. ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తే దోపిడీకి సంబంధించి మిగతా 2 లో

## 14న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
### శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబు

- మంగళవారం నుంచి 23వ తేదీ వరకు కనులపండువగా నిర్వహించనుంది
- నిత్యం ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహనసేవలు
- ఈ నెల 15 నుంచి 23 వరకు ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు



తిరుమల: శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబైంది. ఈ వేడుకలను తితిదే మంగళవారం మిగతా 2 లో




## ఉపాధ్యాయ అభ్యర్థుల కేరీర్లు మీకు అపహాస్యంగా మారాయా?

- స్కిల్ కేసులో క్లీన్‌చిట్ అని చెప్పడం దౌర్భాగ్యం
- ఏడు దశల్లో వెరిఫికేషన్ అంటే ఇదేనా చంద్రబాబూ?
- దీనిని ఏ విధంగా న్యాయమైనది, పారదర్శకమైనది అని అనగలం?
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారు




- అసెంబ్లీ సాక్షిగా పొంగులేటి అబద్ధాలు
- మా మామపై మాట్లాడింది కూడా అసత్యాలే
- నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చిన భూమినే మా మామ కొన్నారు
- పొంగులేటి భూబాగోతాన్ని బయటపెడుతున్నందుకే నాపై, నా కుటుంబంపై బురదజల్లే ప్రయత్నం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం




## సౌదీ అరేబియాకు షాక్.. ఎర్ర సముద్ర మార్గానికీ హౌతీల ముప్పు

- ఎర్ర సముద్ర తీరంలో వేగంగా బలపడుతున్న హౌతీ రెబల్స్
- కీలకమైన మోఖా పోర్టు, పెరిమ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకున్న హౌతీలు
- డ్రోన్ దాడులతో సౌదీ తూర్పు-పశ్చిమ పైప్‌లైన్ మూసివేత
- సౌదీ చమురు ఎగుమతులపై తీవ్ర ప్రభావం, తగ్గిన సరఫరా
- అంతర్జాతీయంగా 100 డాలర్లు దాటిన ముడిచమురు ధరలు




## నందిగ్రామ్‌లో పోటీ చేయండి.. మా అభ్యర్థి ఉండరు మమతకు రెబల్స్ ఆఫర్

- నందిగ్రామ్ ఉపఎన్నికల్లో మమతపై పోటీకి దూరంగా ఉంటామన్న టీఎంసీ రెబల్స్
- ఆమె పోటీ చేస్తే తమ అభ్యర్థిని నిలబెట్టబోమని స్పష్టం చేసిన తిరుగుబాటు వర్గం
- మమత కూడా అసెంబ్లీలో ఉండాలని కోరుకుంటున్నామన్న విపక్ష నేత రీతబ్రత బెనర్జీ
- సువేందు అధికారి రాజీనామాతో నందిగ్రామ్‌కు ఉపఎన్నిక

## కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టళ్ల ఏర్పాటు
### బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం: సీఎం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సాధ్యమైనంత త్వరగా దశలవారీగా చెల్లిస్తా



హైదరాబాద్: రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డితో సమావేశమై బీసీలకు సంబంధించిన పలు సమస్యలను సీఎంకు వివరించి వినతిపత్రం మిగతా 2 లో

## భారత పౌరసత్వంపై గ్రోక్ సమాధానం.. ఎలాన్ మస్క్ వైరల్ కామెంట్




- భారత్‌లో స్థిరపడాలనుకున్న ఐర్లాండ్ వ్యక్తికి గ్రోక్ ఏఐ సమాధానం
- పౌరసత్వానికి 12 ఏళ్ల నివాసం తప్పనిసరి అని వెల్లడి
- ఈ సంభాషణపై 'ఇండియా ఈజ్ రియలిస్టిక్' అని స్పందించిన ఎలాన్ మస్క్

# పంచ సూత్రాల రాజధానిగా అమరావతి
### వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన కేంద్రం

- ★ అమరావతిలో క్వాంటమ్ బయో వ్యాలీ
- ★ జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్
- ★ ఆరోగ్య, సుసంపన్న ఆంధ్రప్రదేశ్ కోసం ఎన్డీయే
- ★ 'ఎక్స్'లో నడ్డాకు సీఎం కృతజ్ఞతలు




అమరావతి: అమరావతి గురించి లద్దాఖ్‌లోనూ ప్రస్తావనకు వచ్చింది. భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుంది. పంచ సూత్రాల రాజధానిగా అమరావతిని ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా, భవిష్యత్తు సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. నో పోల్ సిటీగా.. బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, డీప్ టెక్నాలజీ సిటీగా రాజధాని నగరాన్ని నిర్మిస్తున్నాం. యువత శారీరక శ్రమతో పాటు సాంకేతిక నైపుణ్యాలతో స్మార్ట్ వర్క్ చేసి గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. ఏఐ రంగంలో నిపుణులను తీర్చిదిద్దేందుకు యువతకు శిక్షణ ఇస్తున్నాం. మిగతా 2 లో

## రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు: జగన్ కు నారా లోకేశ్ హితవు




- డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై జగన్ ఆరోపణలకు మంత్రి లోకేశ్ కౌంటర్
- రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానిస్తున్నారని విమర్శ
- బాక్సర్ పెద్ద అప్పలరాజు నేషనల్ ఛాంపియన్ అని వెల్లడి
- ఆధారంగా సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన లోకేశ్




## వైసీపీలో కీలక మార్పులు.. పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్

- వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తల పదవుల్లో మార్పులు
- వైవీ సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డిలకు కీలక బాధ్యతలు
- రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా బీరక సురేంద్రబాబు
- డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా పోరాట కమిటీ ఏర్పాటు
- న్యాయ పోరాటం కోసం ప్రత్యేకంగా లీగల్ సెల్ నియామకం

అమరావతి: వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
www.localguidenews.com
జనరల్ న్యూస్
సోమవారం -14- సెప్టెంబర్ - 2026

# సౌదీ అరేబియాకు షాక్.. ఎర్ర సముద్ర మార్గానికీ హౌతీల ముప్పు

ఢిల్లీ: సౌదీ అరేబియా తన చమురు ఎగుమతుల విషయంలో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు, మరోవైపు ఇరాకీ మిలిటెంట్ల డ్రోన్ దాడులతో పాటు తాజాగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్ ఎర్ర సముద్రంలో పట్టు బిగించడం రియాద్‌ను ఇరకాటంలోకి నెట్టింది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన రెండు ప్రధాన మార్గాలు ఏకకాలంలో ప్రమాదంలో పడటంతో అంతర్జాతీయ మార్కెట్లలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ మద్దతున్న యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు ఇటీవలి కాలంలో ఎర్ర సముద్ర తీరంలో వేగంగా ముందుకు సాగుతున్నారు. కొన్ని రోజుల క్రితం కీలకమైన మోఖా ఓడరేవును, బాబ్ అల్-మండబ్ జలసంధికి సమీపంలో ఉన్న పెరిమ్ ద్వీపాన్ని వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యతో ప్రపంచ చమురు, వాణిజ్య నౌకలకు అత్యంత ముఖ్యమైన బాబ్ అల్-మండబ్ జలసంధిపై వారి నియంత్రణ మరింత పెరిగింది. ఇదివరకు హార్ముజ్ జలసంధిలో సమస్యలు తలెత్తినప్పుడు, సౌదీ అరేబియా తన తూర్పు తీరంలోని చమురు క్షేత్రాల నుంచి ఎర్ర సముద్ర తీరానికి పైప్‌లైన్ ద్వారా ముడి చమురును రవాణా చేసి ఎగుమతులు చేసేది. ఇప్పుడు ఆ మార్గానికి హౌతీల రూపంలో ముప్పు ఏర్పడింది. దీనికి తోడు, శుక్రవారం ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల మిలిటెంట్లు డ్రోన్లతో దాడి చేయడంతో సౌదీ తన తూర్పు-పశ్చిమ పైప్‌లైన్‌ను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చింది. ఈ డ్రోన్ దాడులకు హౌతీలు సహకరించారని సౌదీ అధికారులు భావిస్తున్నారు. ఈ పరిణామాల కారణంగా ఆసియా దేశాలకు సౌదీ చేసే చమురు ఎగుమతులు భారీగా పడిపోయాయి. జూన్‌లో రోజుకు 34 లక్షల బ్యారెళ్లుగా ఉన్న ఎగుమతులు, ఆగస్టు నాటికి కేవలం 1.28 లక్షల బ్యారెళ్లకు పడిపోయాయి. ఈ నెలలో కాస్త కోలుకుని రోజుకు 7 లక్షల బ్యారెళ్లకు చేరాయి. ప్రస్తుత పరిస్థితుల్లో సౌదీ అరేబియా ముందున్న మార్గాలు పరిమితంగా ఉన్నాయి. సైనిక చర్యకు దిగితే, వివాదం మరింత ముదిరి తమ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు పెరిగే ప్రమాదం ఉంది. దౌత్యపరమైన పరిష్కారానికి ప్రయత్నిస్తే ఇరాన్, హౌతీల నుంచి కఠినమైన షరతులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు, ఈ విషయంలో అమెరికా మద్దతు కూడా అనిశ్చితంగానే ఉంది. పశ్చిమాసియాలో మరో యుద్ధంలో జోక్యం చేసుకోవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుముఖంగా లేరని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరింది. తమ దేశాన్ని రక్షించుకోవడంతో పాటు, ఎర్ర సముద్రంలో నౌకాయాన స్వేచ్ఛను కాపాడేందుకు భాగస్వామ్య దేశాలతో కలిసి పనిచేస్తామని సౌదీ అధికారులు తెలిపారు.

## భారత పౌరసత్వంపై గ్రోక్ సమాధానం..
# ఎలాన్ మస్క్ వైరల్ కామెంట్

ఢిల్లీ: ఎలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ 'గ్రోక్' మరోసారి వార్తల్లో నిలిచింది. భారత్‌లో స్థిరపడాలనుకుంటున్న ఐర్లాండ్ పౌరుడొకరు అడిగిన ప్రశ్నకు గ్రోక్ ఇచ్చిన సమాధానం, దానికి ఎలాన్ మస్క్ జోడించిన వ్యాఖ్య ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. ఐర్లాండ్‌కు చెందిన ఒక వ్యక్తి తన భాగస్వామి, ఇద్దరు పిల్లలతో కలిసి ప్రస్తుతం కోల్‌కతాలో నివసిస్తున్నారు. తాను భారత్‌లోనే శాశ్వతంగా స్థిరపడాలని భావిస్తున్నట్లు పేర్కొంటూ, భారత పౌరసత్వం పొందడానికి పట్టే సమయం గురించి ఆయన గ్రోక్‌ను ప్రశ్నించారు. దీనికి గ్రోక్ స్పందిస్తూ.. భారత సహజ పౌరసత్వం పొందాలంటే కనీసం 12 ఏళ్లపాటు ఇక్కడ చట్టబద్ధంగా నివసించాలని స్పష్టం చేసింది. దరఖాస్తు చేయడానికి ముందు గడిచిన 14 ఏళ్లలో 11 ఏళ్ల పాటు భారత్‌లో ఉండాలని, దరఖాస్తుకు ముందు చివరి ఏడాది మాత్రం నిరంతరంగా దేశంలోనే నివసించాలనే నిబంధన ఉందని వివరించింది. అంతేకాకుండా, భారత్ ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని, భారత పౌరసత్వం కావాలంటే ఐర్లాండ్ పౌరసత్వాన్ని వదులుకోవాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. పౌరసత్వం మంజూరు అనేది పూర్తిగా ప్రభుత్వ విచక్షణాధికారంపై ఆధారపడి ఉంటుందని కూడా పేర్కొంది. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను పీటర్ సెయింట్ ఓంజ్ అనే ఎక్స్ వినియోగదారుడు పంచుకోగా, దానిపై ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. "×అఎఖు అం తీమ్కుశ్రీఅర్అష" (భారత్ వాస్తవిక దృక్పథంతో ఉంది) అని వ్యాఖ్యానించారు. మస్క్ చేసిన ఈ చిన్న వ్యాఖ్య నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. మస్క్ వ్యాఖ్యలతో నెటిజన్లు ఏకీభవిస్తూ.. "భారత్ ఎప్పటి నుంచో వాస్తవికంగానే ఉంది", "భారత్ ఒక అద్భుతమైన దేశం" అంటూ కామెంట్లతో మద్దతు తెలుపుతున్నారు.

## రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు
# జగన్ కు నారా లోకేశ్ హితవు

అమరావతి: డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గట్టిగా బదులిచ్చారు. రాజకీయ విమర్శల కోసం రాష్ట్రం గర్వించదగ్గ క్రీడాకారుడిని అవమానించడం తగదని హితవు పలికారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. "పెద్ద అప్పలరాజు ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ బాక్సర్. ఆయన నేషనల్ ఛాంపియన్. ఆయన సెమీఫైనల్ వీడియోలు ఇప్పటికీ దూరదర్శన్‌లో ఉన్నాయి. రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించడం ఇప్పటికైనా ఆపండి జగన్ గారు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. తన వ్యాఖ్యలకు ఆధారంగా బాక్సర్ అప్పలరాజు ఆడుతున్న పాత వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపణలు చేస్తుండడం తెలిసిందే. నిన్న తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ అక్రమాలపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. క్రీడల కోటాలో జరిగిన అక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. అసలు జరగని క్రీడలకు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి, కొందరికి పరీక్ష కూడా నిర్వహించకుండానే ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఆ తప్పుడు సర్టిఫికెట్లను ధ్రువీకరించింది, నియామకాలు జరిపింది కూడా వారేనని విమర్శించారు. ఈ విషయంపై అధికారులు కూడా సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారని, సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లు అసలైనవో కావో నిర్ధారించలేకపోతున్నారని తెలిపారు. ఈ కుంభకోణంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎందుకు స్పందించడం లేదని జగన్ ప్రశ్నించిన నేపథ్యంలో, తాజాగా లోకేశ్ ఓ వీడియో ఆధారంతో కౌంటర్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## నందిగ్రామ్‌లో పోటీ చేయండి..
# మా అభ్యర్థి ఉండరు: మమతకు రెబల్స్ ఆఫర్

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో మమతా బెనర్జీ పోటీ చేస్తే, తాము అభ్యర్థిని నిలబెట్టబోమని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తిరుగుబాటు వర్గం ప్రకటించింది. "మేము కూడా మమతా బెనర్జీ అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నాము" అని రెబల్ వర్గం నేత, విపక్ష నాయకుడు రీతబ్రత బెనర్జీ పేర్కొన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేత సువేందు అధికారి భవానీపూర్, నందిగ్రామ్ రెండు స్థానాల్లోనూ గెలిచారు. భవానీపూర్‌లో మమతా బెనర్జీని ఓడించిన ఆయన, నందిగ్రామ్ స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల తర్వాత టీఎంసీలో ఏర్పడిన విభేదాలతో పలువురు ఎమ్మెల్యేలు రీతబ్రత బెనర్జీ నాయకత్వంలో తిరుగుబాటు వర్గంగా ఏర్పడ్డారు. శనివారం ఢిల్లీలో ఎన్నికల సంఘం అధికారులతో భేటీ అనంతరం రీతబ్రత బెనర్జీ మీడియాతో మాట్లాడారు. తమ అభ్యర్థిని దాదాపు ఖరారు చేసుకున్నప్పటికీ, మమత పోటీ చేస్తే మాత్రం నిలబెట్టబోమని స్పష్టం చేశారు. "మమతా బెనర్జీ సాధారణ ఎన్నికల్లో గెలవరు, కానీ ఉపఎన్నికల్లో గెలుస్తారు. సొంత ప్రాంతంలో ఆమె ఓడిపోవడం బాగుండదు" అని వ్యాఖ్యానించారు. మరో రెబల్ నేత అఖ్రుజ్జమాన్ మాట్లాడుతూ "నందిగ్రామ్‌కు రండి. మేము అభ్యర్థిని నిలబెట్టం. గెలిచి అసెంబ్లీకి రండి. అభివృద్ధికి కలిసి పనిచేద్దాం" అని మమతకు పిలుపునిచ్చారు. అయితే, టీఎంసీ పార్టీ పేరు, గుర్తు కోసం ఈ రెండు వర్గాల మధ్య వివాదం ఎన్నికల సంఘం వద్ద కొనసాగుతోంది. ఈ ఆఫర్‌పై మమతా బెనర్జీ ఇంకా స్పందించలేదు. నందిగ్రామ్, రెజీనగర్ స్థానాలకు అక్టోబర్ 6న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 9న ఫలితాలు వెలువడనున్నాయి. నామినేషన్ల దాఖలుకు సెప్టెంబర్ 16 చివరి తేదీ.

## వైసీపీలో కీలక మార్పులు..
# పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్



అమరావతి: వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు నేతలకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధానంగా ప్రాంతీయ సమన్వయకర్తల (రీజనల్ కోఆర్డినేటర్ల) నియామకాల్లో ఈ మార్పులు జరిగాయి. తాజా మార్పుల ప్రకారం.. ఎంపీ వై.వి. సుబ్బారెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. గతంలో ఆయన కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను పర్యవేక్షించేవారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి ప్రకాశం జిల్లాల సమన్వయ బాధ్యతలను అప్పగించారు. ఇక మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉమ్మడి నెల్లూరు జిల్లా బాధ్యతలకు పరిమితం చేశారు. ఇదే క్రమంలో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గానికి చెందిన బీరక సురేంద్రబాబును రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. వీటితో పాటు డీఎస్సీ-2025లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు ఒక పోరాట కమిటీని, న్యాయపోరాటం కోసం లీగల్ సెల్‌ను కూడా జగన్ ఏర్పాటు చేశారు. డీఎస్సీ పోరాట కమిటీలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తమడం కల్పలత, పానుగంటి చైతన్య, రవిచంద్ర ఉండగా.. లీగల్ సెల్‌లో పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జీవీఎస్ కిషోర్‌లను సభ్యులుగా నియమించారు.

# అక్రమార్కులకు ముకుతాడు వేసేందుకు బోను సిద్ధంగా ఉంది

హైదరాబాద్: 'ధరణి పోర్టల్ పేరుతో గత పాలకులు ప్రభుత్వ భూముల దోపిడీకి పాల్పడ్డారు. నిషేధిత జాబితాలోని భూములను కొద్ది సమయంపాటు తొలగించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని తిరిగి ఆ జాబితాలో పెట్టేవారు. ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తే దోపిడీకి సంబంధించి భయంకరమైన ఆధారాలు దొరికాయి. 13 వేల ఖాతాలకు 23 లక్షల ఎకరాల ఆస్తిని బదిలీ చేసినట్లు వెలుగు చూసింది' అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఏపీ నుంచే నిషేధిత జాబితా(22ఏ) అమల్లో ఉందని.. భారాస పాలకులు పదేళ్లలో ఆ జాబితాలో ఉన్న పేదల భూములు తొలగించలేదని విమర్శించారు. హైకోర్టు ఆదేశాలతోనే 2025లో ప్రభుత్వం 22ఏ జాబితాను అప్‌లోడ్ చేసిందని.. న్యాయస్థానం 45 రోజుల సమయమే ఇవ్వడంతో ధరణి, అంతకుముందు నవీకరించని జాబితానే కలెక్టర్లు అప్‌లోడ్ చేయడంతో సమస్య ఏర్పడిందని చెప్పారు. ఆ పొరపాటును సరిదిద్దామన్నారు. శాసనసభలో శనివారం 22ఏ అంశంపై జరిగిన చర్చలో ఆయన 3 గంటల 47 నిమిషాలపాటు ప్రసంగించారు. ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టులోని వివరాలను సభ ముందుంచారు. హరీశ్‌రావు, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు దుష్ప్రచారం చేశారంటూ వీడియో క్లిప్పింగ్స్‌ను సభలో ప్రదర్శించారు. మంత్రి ఏమన్నారంటే.. 'ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌ను 1999లో రిజిస్ట్రేషన్ చేయడంతో నాటి ప్రభుత్వం 22ఏ చట్టం అమల్లోకి తెచ్చింది. 2015న ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 22ఏలో ఏ నుంచి ఈ వరకు సబ్ సెక్షన్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. 2025లోనూ ధర్మాసనం ఆదేశించి 45 రోజుల గడువు ఇచ్చింది. తక్కువ సమయం ఉండటంతో పాత డేటా అప్‌లోడ్ అయింది. దీంతో సమస్యలు రాగా సరిదిద్దాం. విలువైన ఆస్తులను ఎలా కొల్లగొట్టవచ్చో మాస్టర్ స్కెచ్ వేసి ధరణి తీసుకొచ్చారు. వారి తొత్తైన టెరాసిస్ అనే విదేశీ సంస్థకు 2.49 కోట్ల ఎకరాల భూములను తాకట్టు పెట్టారు. ఆ సంస్థ నుంచి భూములు మరో సంస్థకు బదిలీ అయ్యాయి. అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు చేశారు. అందుకే 2024 డిసెంబరు 1న భూ భారతిని ఎన్‌ఐసీకి అప్పగించాం. ఇప్పటికీ టెర్రాసిస్ నిర్వాహకులు భూ భారతిలోకి రెండుసార్లు ప్రవేశించారు. మొదటిసారి రిజిస్ట్రేషన్ ఫీజులు దారిమళ్లించారు. ఎస్‌ఈటీ ఏర్పాటుకు ముందు భూ భారతిలో ప్రవేశించి 50 ఎకరాల ఎసైన్డ్ భూములు బదిలీ చేశారు. దానిని గుర్తించాం. రాష్ట్రంలో అధికారం కోల్పోయినా వారే అధికారంలో ఉన్నట్లు పేదల ఆస్తులను కొల్లగొట్టాలని చూస్తున్నారు. అటువంటి ఆలోచనలు మానుకోండి. లేదంటే ఫలితాలు కొద్ది రోజుల్లో అనుభవిస్తారని హెచ్చరిస్తున్నాం. హైదరాబాద్‌లో సీఎస్ 7, 13, 14లకు సంబంధించి హరీశ్‌రావు వక్రీకరించి మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్‌నగర్‌లో 145, 163 సర్వే నంబర్లను జాబితా నుంచి తొలగించాలని సీఎంను కోరారు. ఆ భూములు ఉమ్మడి ఏపీ నుంచే జాబితాలో ఉన్నాయి. ఖరీదైన ఈ భూముల రుచి చూసిన ఓ పెద్ద మనిషి గతంలో ఒక బెంజ్‌కారు పొందారు. మనిషి రక్తం రుచిచూసిన పులిలా.. అదే ధ్యాసలో ఉన్నారు. కానీ, రేవంత్‌రెడ్డి అనే బోను ఉందని మర్చిపోయారు. ముకుతాడు వేసి కట్టేస్తాడని తెలిసి నిద్రపట్టని రాత్రులు గడుపుతున్నారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ జటిలమైన ఇలాంటి సమస్యలు ఎందుకు పరిష్కరించలేదు. ధరణిలో లావాదేవీలకు, తొలగింపు భూములకు లెక్కా పత్రం లేదు. భూ భారతిలో పక్కా లెక్కలు ఉన్నాయి. వారి పాలనలో 22ఏ నుంచి తొలగించిన 23 వేల ఎకరాలకు పత్రాలు లేవు. రాష్ట్రంలో ఎసైన్డ్, యూఎల్‌సీ తదితర భూముల్లో నివాసాలు ఉన్న ప్రాంతాలపై త్వరలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే దిశగా ఆలోచన చేస్తున్నాం. భువనగిరి, మంచిర్యాలలో ఏళ్ల నుంచి ఎసైన్డ్ భూముల్లో ఇళ్లున్నాయి. ఇంటి నంబర్లతో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగానూ ఉన్నాయి. మేం నిషేధిత జాబితాలో కొత్తగా ఒక్క ఎకరా చేర్చలేదు. ఎసైన్డ్, యూఎల్‌సీ సమస్యలపై విధాన పరమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రజాధనంతో ఇన్నేళ్లు అధికారం అనుభవించిన వాళ్లు ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారు. మీరు కదా రాజీనామా చేయాల్సింది. నేను ప్రతి నెలా ఒక్క రూపాయి జీతం మాత్రమే తీసుకుంటూ పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, టవర్స్ నిర్మాణంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నా. నన్ను రాజీనామా చేయాలంటారా? ఇప్పటి వరకు రూ.21 కోట్లు తీసుకుని సభకు మొహం చాటేసిన కేసీఆర్ చేయాలి. అధికారంలో ఉంటే అవినీతి, ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్ వ్యవహారం మీది' అని మంత్రి పొంగులేటి విరుచుకుపడ్డారు.

# పంచ సూత్రాల రాజధానిగా అమరావతి

అమరావతి: అమరావతి గురించి లద్దాఖ్‌లోనూ ప్రస్తావనకు వచ్చింది. భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుంది. పంచ సూత్రాల రాజధానిగా అమరావతిని ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా, భవిష్యత్తు సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. నో పోల్ సిటీగా.. బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, డీప్ టెక్నాలజీ సిటీగా రాజధాని నగరాన్ని నిర్మిస్తున్నాం. యువత శారీరక శ్రమతో పాటు సాంకేతిక నైపుణ్యాలతో స్మార్ట్ వర్క్ చేసి గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. ఏఐ రంగంలో నిపుణులను తీర్చిదిద్దేందుకు యువతకు శిక్షణ ఇస్తున్నాం.

దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతికత, జీవశాస్త్ర పరిశోధనల కలయికతో 'అమరావతి క్వాంటమ్ బయో వ్యాలీ'ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయబోయే ఈ ప్రాజెక్ట్ దేశ ఆరోగ్య, పరిశోధనా రంగానికి సరికొత్త దిక్సూచిగా మారనుందని తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, ప్రయోగశాలల ఆటోమేషన్, ఎక్స్‌పెరిమెంటల్ బయాలజీలను ఒకే వేదికపైకి తేవడమే ఈ క్వాంటమ్ బయో వ్యాలీ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దీన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. ప్రపంచ బయో ఎకానమీలో 111 మిలియన్ డాలర్ల వాటాతో ఆంధ్రప్రదేశ్ టాప్ 5లో ఉందని.. రాబోయే పదేళ్లలో గ్లోబల్ బయో ఎకానమీ పవర్‌హౌస్‌గా మారుతుందని చెప్పారు. విజయవాడలో జరిగిన క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ముఖ్యాంశాలివీ.. 'రూ.249 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీల ప్రారంభంతో అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం మరింత చేరువవుతుంది. ఈ ప్రాజెక్టులతో రాష్ట్రంలో 500 క్రిటికల్ కేర్ బెడ్లు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక వైద్య విభాగాల సేవలు అందుబాటులోకి వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. దేశంలో వైద్యవిద్య సీట్లను 51 వేల నుంచి రెండింతలకు పైగా పెంచారు. కొవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుంది. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు. జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు మందులు అందుతున్నాయి. ఆయుష్మాన్‌భారత్ కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా మారింది. మెడ్‌టెక్ పార్కు ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నాం. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ 1గా నిలుపుతాం.

### స్మార్ట్ వర్క్‌తో ఒత్తిడి దూరం

వంట గదినే ఫార్మసీగా.. ఆహారాన్నే ఔషధంగా మార్చుకోవాలి. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి. ఒత్తిడిని దూరం చేసుకుని స్మార్ట్ వర్క్ చేయాలి. సంప్రదాయ ఆరోగ్య విధానాలను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటే వైద్యారోగ్య రంగంలో మరింత మెరుగైన సేవలు అందించగలం. రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాలకు కృతజ్ఞతలు. నడ్డా నాయకత్వంలో దేశప్రజల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందన్న నమ్మకం ఉంది.

రామాయణంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవని పర్వతాన్నే తీసుకొచ్చినట్లు.. పేదల ముంగిటకే అంతర్జాతీయ వైద్య పరిజ్ఞానాన్ని సంజీవని రూపంలో తెస్తున్నాం. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. వ్యాధుల ముందస్తు అంచనా, నివారణ, చికిత్స, వైద్య ఖర్చులు తగ్గించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

అమరావతి క్వాంటమ్ బయో వ్యాలీ ప్రాజెక్టుకు పూర్తి మద్దతు ఇస్తామని, సంజీవని ఆరోగ్య కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలు చేసే అంశం పరిశీలిస్తామని ప్రకటించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు ప్రారంభించేందుకు విజయవాడలో మాతో కలిసినందుకు ధన్యవాదాలు. ప్రధాని మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ ఎన్డీయే ప్రభుత్వం ఆరోగ్య, సుసంపన్న ఆంధ్రప్రదేశ్ కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది' అని పేర్కొన్నారు.

## 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
# పచ్చి అబద్ధాలు మాట్లాడారు



హైదరాబాద్: అసెంబ్లీ సాక్షిగా 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని అసెంబ్లీలో భారాస డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి, ఆయన కుమారుడు చేస్తున్న భూబాగోతాలను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నాననే కక్షతో.. తనపై, తన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో శనివారం రాత్రి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొందరపడి నిషేధిత జాబితాలో పెట్టిన ఇళ్లను, భూములను ఎంత వేగంగా ఆ జాబితా నుంచి తొలగిస్తారో మంత్రి సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. "22ఏ విషయంలో తప్పు జరిగిందని పొంగులేటి అసెంబ్లీలో అంగీకరించారు... అది అభినందనీయమే. ఆయన క్షమాపణ చెబుతారని ప్రజలు ఆశించారు. ఇదంతా తమ హయాంలో జరగలేదు.. గతంలోనే నిషేధిత జాబితాలో ఉందని బుకాయించే ప్రయత్నం చేశారు. గతంలో సమస్య ఉంటే.. అప్పుడెందుకు రిజిస్ట్రేషన్లు ఆగలేదు... ఇప్పుడు ఎందుకు ఆగాయి? ప్రజలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చారు? తప్పే జరగకపోతే.. మీరెందుకు ఇటీవల సారీ చెప్పారు? అధికారుల మీదకు నెట్టేసే ప్రయత్నం ఎందుకు చేశారు? భూభారతి వెబ్‌సైట్‌లోకి ఎవరో ప్రవేశించారని.. ఎసైన్డ్ భూములు, పట్టా భూములు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని మీరు అంగీకరించారు. భూభారతిని అత్యంత పకడ్బందీగా రూపొందిస్తే అలా ఎలా జరుగుతుంది? రిజిస్ట్రేషన్ చలాన్లలో అవకతవకలను బయటపెట్టిందే భారాస. ఆ స్కాంలో అధికారుల మీద చర్యలు తీసుకోకుండా ఆపరేటర్లపై తీసుకొని మిన్నకుండిపోయారు" అని హరీశ్ అన్నారు. "మా మామ ఒక భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. అది అవాస్తవం. ఆయన ఒక రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి. ఒక రిటైర్డ్ ఆర్మీ అధికారికి 1995లో అప్పటి ప్రభుత్వం భూమి కేటాయించింది. 2010లో కాంగ్రెస్ సర్కారు హయాంలోనే ఆ భూమికి ఎన్‌వోసీ ఇచ్చింది. దాని ఆధారంగా ఆ భూమిని మా మామ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ భూమి ఇప్పుడు ఎకరం రూ.15 కోట్లు ఉంటుందంటున్నారు మంత్రి... రూ.50 లక్షలకు ఇస్తాం రిజిస్ట్రేషన్ చేసుకోండి" అని హరీశ్ అన్నారు. "పొంగులేటి మాపై మరో అబద్ధం చెప్పారు. మా భూమి మిషన్ భగీరథలో పోతే.. డబ్బులు తీసుకున్నానన్నారు. కానీ ఆ భూమి గోదావరి సుజల స్రవంతి పథకంలో భాగంగా పోయింది. చెక్ ఇచ్చింది కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే. 2011లో మ్యుటేషన్ కూడా జరిగింది" అని వివరించారు.

# 14న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



తిరుమల: శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబైంది. ఈ వేడుకలను తితిదే మంగళవారం నుంచి 23వ తేదీ వరకు కనులపండువగా నిర్వహించనుంది. సోమవారం సాయంత్రం శ్రీనివాసుడి సేనాధిపతి విష్వక్సేనుడు ఆలయ పరిసరాల్లో, తిరువీధుల్లో విహరించి ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. అదేరోజు వేదపండితులు, అర్చకుల మంత్రోచ్చారణ నడుమ భూమిపూజ చేసి, పుట్టమట్టి సేకరించి, యాగశాలలోని కొత్తపాలికల్లో నవధాన్యాలు పోసి అంకురార్పణ చేయనున్నారు. మంగళవారం సాయంత్రం ధ్వజారోహణం అనంతరం స్వామివారు పెద్దశేష వాహనంపై తిరువీధుల్లో విహరిస్తారు. నిత్యం ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహనసేవలు నిర్వహించనున్నారు. 19న రాత్రి గరుడ సేవను అర్ధరాత్రి వరకూ కొనసాగిస్తారు. 20న సాయంత్రం స్వర్ణ రథోత్సవం, 22న ఉదయం రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనంతో వాహనసేవలు ముగియనున్నాయి. 23న ఉదయం 6 గంటల నుంచి పుష్కరిణిలో చక్రస్నానం ఉంటుంది. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఈ నెల 15 నుంచి 23 వరకు ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దుచేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాలను ప్రొటోకాల్ పరిధిలో ఉండి, స్వయంగా వచ్చేవారికి పరిమితం చేసింది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్‌ఆర్‌ఐలు, దాతలకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేసింది.

### గవర్నర్‌కు తితిదే ఆహ్వానం

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు రావాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు తితిదే ఆహ్వానం పలికింది. ఈవో ముద్దాడ రవిచంద్ర, వేద పండితుల బృందం శనివారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలసి బ్రహ్మోత్సవాల వివరాలను తెలిపింది. ఆహ్వాన పత్రికను గవర్నర్‌కు ఈవో అందజేశారు. వేద పండితులు వేదాశీర్వచనం ఇచ్చారు.

# కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టళ్ల ఏర్పాటు



హైదరాబాద్: రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డితో సమావేశమై బీసీలకు సంబంధించిన పలు సమస్యలను సీఎంకు వివరించి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని కోరగా ఈ అంశంపై సీఎం సానుకూలంగా స్పందించారని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని బీసీ సంక్షేమ శాఖను ఆదేశించినట్లు చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో, పలు జిల్లా కేంద్రాల్లో బీసీ విద్యార్థులకు హాస్టళ్లలో సీట్లు సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లు, 120 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని ,హాస్టల్ విద్యార్థుల కోసం శాశ్వత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేయగా కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టళ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదేశించారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సాధ్యమైనంత త్వరగా దశలవారీగా చెల్లిస్తామని చెప్పారన్నారు. సీఎంను కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు జి.మల్లేష్‌యాదవ్, నీలా వెంకటేష్, జిల్లపల్లి అంజి, సి.రాజేందర్, పర్లగోర్ల మోడీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అభ్యర్థుల
# కెరీర్లు మీకు అపహాస్యంగా మారాయా?



అమరావతి: డీఎస్సీ నియామక ప్రక్రియలో ఏడు దశల వెరిఫికేషన్ అంటే ఇదేనా చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఏపీ మెగా డీఎస్సీ స్కామ్‌పై ఆయన మరోసారి 'ఎక్స్' వేదికగా చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. 'వెరిఫికేషన్.. నో, నో.. ఏడు దశల వెరిఫికేషన్' అంటూ జగన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడు దశలు పెట్టినా.. ఒక్కో కేసులో ఒక్కో అంశం బయటపడుతోందని చెప్పారు. వెరిఫికేషన్ పేరుతో అసలేం సాధించారంటూ నిలదీశారు. ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుతో చంద్రబాబు సర్కారు ఆటలాడుతోందని అన్నారు. ఉపాధ్యాయ అభ్యర్థుల కెరీర్లు మీకు అపహాస్యంగా మారాయా అని మండిపడ్డారు. 'ముందుగా విజేతల జాబితాను పరిశీలిస్తే అందులో సంబంధిత అభ్యర్థుల పేర్లు కనిపించడంలేదు. ఆ తర్వాత ఖోఖో అధికారులను సంప్రదిస్తే.. సర్టిఫికెట్ నకిలీదని తేలింది. అంతేకాకుండా నాగార్జున యూనివర్సిటీని సంప్రదిస్తే.. అసలు ఆ క్రీడా కార్యక్రమమే జరగలేదని తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీ ప్రక్రియను న్యాయమైన, పారదర్శకమైన నియామక ప్రక్రియగా ఎలా పిలుస్తారు? ఇది స్కామ్ కాదా? దీనికి మీరు నైతిక బాధ్యత వహించరెందుకు' అని వైఎస్ జగన్ సీఎం చంద్రబాబుని నిలదీశారు.

స్కిల్ కేసులో క్లీన్‌చిట్ అని చెప్పడం దౌర్భాగ్యం

చంద్రబాబు చేసిన స్కామ్‌లో ఆయనే సొంతంగా క్లీన్ చిట్ ఇప్పించుకుని భుజాలు ఎగరేసుకుయిటున్నారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆయన శనివారం ఫేస్‌బుక్‌లో ఈమేరకు ఒక పోస్టు చేశారు. 'అధికారులను బెదిరించి తనపై ఉన్న కేసుల పని పూర్తి చేసుకుని క్లీన్‌చిట్ అని చెప్పడం దౌర్భాగ్యం. తన మీద కేసులు తానే కొట్టేయించుకుంటున్నాడు. ఎందుకంటే అవన్నీ నిజం కాబట్టి. ఇప్పుడు కూడా డీఎస్సీ కేస్‌ని నిర్వీర్యం చేసే పని చేస్తున్నాడు. అయినా స్కిల్ కేసులో తనకు క్లీన్‌చిట్ వచ్చిందని చెప్పుకోవడం ఎంతటి దౌర్భాగ్యం' అని వైఎస్ జగన్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# రియల్ ఎస్టేట్ పేరుతో కోట్ల మోసం..

**16 మంది నుంచి రూ.13.31 కోట్ల వసూలు**

**ఇద్దరి అరెస్ట్.. ఒకరి కోసం పోలీసుల గాలింపు**

**ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ లోకల్ గాడ్ సెప్టెంబర్ 13 :** పోలీసు మేము రెస్పాండిస్తాం రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెడితే అధికలాభాలు వస్తాయని నమ్మించి ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆది లాబాద్ పట్టణంలోని శాంతినగర్కు చెందిన సాయిని ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ నెల 9న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడి నుంచి బ్యాంకు లావాదేవీల ద్వారా రూ.1.40 కోట్లు, నగదు రూపంలో మరో రూ.30 లక్షలు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. దర్యాప్తులో ఇప్పటివరకు 16 మంది నుంచి సుమారు రూ.13.31 కోట్లు వసూలు చేసినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. నిందితుల ఫోన్లు, గూగుల్పే, బ్యాంకు ఖాతాలు, నగదు ద్వారా డబ్బులు స్వీకరించినట్లు గుర్తించారు. రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతి నగర్కు చెందిన సాయిని ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ నెల 9న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడి నుంచి బ్యాంకు లావాదేవీల ద్వారా రూ.1.40 కోట్లు, నగదు రూపంలో మరో రూ.30 లక్షలు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. దర్యాప్తులో ఇప్పటివరకు 16 మంది నుంచి సుమారు రూ.13.31 కోట్లు వసూలు చేసినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. నిందితుల ఫోన్లు, గూగుల్పే, బ్యాంకు ఖాతాలు, నగదు ద్వారా డబ్బులు స్వీకరించినట్లు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 11న సీసీఐ క్రాస్ రోడ్ వద్ద బందరి రాకేష్, కుంటవార్ అచ్యుత్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం అరెస్ట్ చేశారు. మరో నిందితుడు కుంటవార్ చంద్రకాంత్ రెడ్డి పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఫార్చునర్, థార్ వాహనాలతో పాటు ఖరీదైన ప్లాట్లు, స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీ నం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలపై మరింత దర్యాప్తు కొనసాగుతోందన్నారు. అధిక లాభాల ఆశ చూపే వ్యక్తులను నమ్మి భారీగా పెట్టుబడులు పెట్టకుండా, సంబంధిత వ్యక్తులు, సంస్థ లు, లావాదేవీల వివరాలను పూర్తిగా పరిశీలించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

## డిప్యూటీ తహసిల్దార్ డోలి సంధ్య కుటుంబాన్ని పరామర్శించిన......

డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ ......





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవల కాలంలో ప్రేమ పేరుతో మోసం చేసిన తేజావత్ శ్యామ్ వలన మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న డోలి సంధ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ , నిందితుడికి సత్వరమే శిక్ష పడేలా న్యాయపరంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు,మొదటి నుండి వారి పోరాటానికి డిఎస్ఎఫ్ఐ వెన్నంటి ఉందని గుర్తు చేశారు.....న్యాయం జరిగే వరకు డిఎస్ఎఫ్ఐ వారికి అండగా నిలుస్తుంది అన్నారు....! ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్,భూక్యా శ్రీకాంత్,బానోత్ దేవేందర్,శివ వర్మ,రమేష్, మల్లం వంశీ,కొప్పుల కిరణ్,సంతోష్, తరుణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు......

## శ్రీహరి రావు కృషి ఫలించింది.. సరస్వతి కాలువకు నీటి విడుదల!

**ఆయకట్టు రైతులకు ఊరట.. సోన్, లక్ష్మణ్చందా, మామడ మండలాలతో పాటు ఖానాపూర్ వరకు సాగునీరు**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13(నిర్మల్):** నిర్మల్: నిర్మల్ నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్య పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు చేసిన ప్రత్యేక కృషి ఫలించింది. రైతుల ఇబ్బందులను టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయాలని శ్రీహరి రావు గారు విజ్ఞప్తి చేశారు. ఆయన ప్రత్యేక కృషితో ఎస్ఆర్ఎస్పీ సరస్వతి కెనాల్కు వారబందీ పద్ధతిలో ఈరోజు నీటిని విడుదల చేశారు. దీంతో సోన్, లక్ష్మణ్చందా, మామడ మండలాల పరిధిలోని సరస్వతి కాలువ ఆయకట్టు పంట పొలాలకు సాగునీరు అందడంతో పాటు ఖానాపూర్ వరకు కూడా సాగునీరు అందుతోంది. నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు కాలువలో నీటి విడుదలతో ఊరట లభించింది.

## ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షం ఉండాలి.

భక్తి శ్రద్ధ లతో హోమంలో ప్రత్యేక పూజలు.

జిల్లా ప్రజల క్షేమం కోసం విశ్వశాంతి మహాయాగం

స్వరూపా నందపనందస్వామిజీ ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే.



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 13:** ప్రజల సుఖసంతోషాలు, సుభిక్షం, ఆయురారోగ్యాల కోసం నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగం ఎంతో పవిత్రమైనదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణం మర్రికుంట లో చివరి రోజైన ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి విశ్వాశాంతి యాగం లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను శాలువ తో సన్మానించి యాగశాలకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హోమంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య యాగ సంకల్పంలో భాగస్వాములై శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆశీస్సులు ఎమ్మెల్యే తీసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సుఖసంతోషాలు, సుభిక్షం, ఆయురారోగ్యాల కోసం నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగం ఎంతో పవిత్రమైనదన్నారు. ఆధునిక జీవన విధానంలో కనుమరుగవుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ఇటువంటి మహాయాగాలు భావితరాలకు పరిచయం చేస్తాయన్నారు. భక్తి, ధర్మం, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు ఈ మహాయాగం ఒక చక్కని వేదికగా నిలుస్తోందని, ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి సంకల్పంతో విశ్వశాంతి మహాయాగం భక్తి, ఆధ్యాత్మికతతో శోభిల్లుతుందన్నారు. యాగశాలలో వేదఘోషలు, మంత్రోచ్ఛారణలు, హోమాగ్ని పరిమళాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుందని ఆయన చెప్పారు. యాగం విజయవంతంగా కొనసాగాలని, స్వామీజీ వారి సంకల్పం నెరవేరి ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన కాంక్షించారు. ఎమ్మెల్యేలతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, స్థానిక కౌన్సిలర్ విభూది మహేశ్వరి, విజయలక్ష్మి పరుశురాం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షు రమేష్ చంద్ర, బి కృష్ణ, పాల రవి, గొల్లరవి, విభూతి నారాయణ, పెబ్బేరు మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గొల్ల వెంకటయ్య, రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పంటలకు ప్రాణం..!

ఆదుకున్న అల్పపీడనం..!

అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

రైతుల్లో చిగురించిన కొత్త ఆశలు

కాగజ్ నగర్, సిర్పూర్, దహేగాం ప్రాంతాల్లో భారీ వర్షం

వాగులు, వంకల్లోకి భారీగా చేరిన నీరు

పంటలకు అందిన జీవజలం

భూగర్భ జలాలకు వర్షాల ఊతం

చెరువులు, కుంటల్లో పెరుగుతున్న నీటిమట్టాలు

వర్షాలతో సాగుకు అనుకూల పరిస్థితులు





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 :** అల్పపీడనం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కరుణ చూపింది. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల పరిధిలో సాధారణం నుంచి మోస్తరు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ముఖ్యంగా కాగజ్ నగర్, సిర్పూర్(టి), దహేగాం, బెజ్జూర్, పెంచికల్పేట్, ఆసిఫాబాద్, రెబ్బెన, వాంకిడి, తిర్యాణి మండలాల్లో భారీ వర్షం కురవడంతో వాగులు, వంకలు జలకళను సంతరించుకున్నాయి. వర్షాభావ పరిస్థితులతో పంటలపై ఆందోళన చెందుతున్న రైతులకు ఈ వర్షాలు ఎంతో ఊరటనిచ్చాయి. పొలాల్లో తేమ పెరగడంతో పంటలకు జీవం వచ్చినట్లయింది.

పంటలకు ప్రాణం..! ఆదుకున్న అల్పపీడనం..!

దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల మీదుగా దూసుకొచ్చిన అల్పపీడనం ప్రభావంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ కొమురం భీం, నిర్మల్, మంచిర్యాల ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న సాధారణ, మోస్తారు వర్షాలతో పలుచోట్ల వాగులు వంకల్లో నీరు చేరి జలకళను సంతరించుకున్నాయి. నిన్నటి రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతులకు కొత్త ఆశలు రేకెత్తించాయి. కాగజ్ నగర్, సిర్పూర్ టి దహేగాం, బెజ్జూర్, పెంచికల్పేట్, ఆసిఫాబాద్, రెబ్బెన, వాంకిడి తిర్యని మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో మరికొన్ని చోట్ల మోస్తారు వర్షాలు పడుతున్నాయి. మొత్తానికి పలు మండలాల్లో గణనీయమైన

వర్షపాతం భూగర్భ జలాలకు ఊత మిచ్చింది. -ఖరీఫ్ పంటలకు ఊపిరి పోసిన వర్గాలు..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గతరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో ఆరుతడి పంటలకు జీవం పోసినట్టయింది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో 11.50 లక్షల ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట ఎదుగుదలకు ఈ వర్షాలు ఎంతగానో ఊరటనిచ్చాయి. కొద్ది రోజులుగా వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు గత్యంతరం లేక స్పింకర్లు, కరెంటు మోటార్లతో నీళ్లు పట్టి పత్తి, సోయా, కంది పంటలను కాపాడుకుంటున్నారు. 2.5 లక్షల ఎకరాల్లో సాగుచేసిన సోయా, కంది పంటలకు ఈ వర్షాలు ఎంతగానో దోహదపడ్డాయి. అత్యధికంగా కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో 42.4 మిల్లీమీటర్లు, దహేగం, బెజ్జూర్ లో 40 మిల్లీమీటర్లు, వాంకిడిలో 34.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్లో 25.5 మిల్లీమీటర్లు, ఆదిలాబాద్ జిల్లా మావల మండలం రామ్నగర్ 26.3 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయింది. అటు నిర్మల్ జిల్లా ఖానాపూర్లో 23.5

-ఉమ్మడి ఆదిలాబాద్ లో విస్తారంగా వర్షాలు..!

మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఆకస్మాత్తుగా అల్పపీడనం ప్రభావంగా కురిసిన వర్షాలతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు వాల్పపీడన ప్రభావంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

-పత్తి, సోయా దిగుబడికి ఊతం..!

- డాక్టర్ రాజశేఖర్, సీనియర్ సైంటిస్ట్. వ్యవసాయ పరిశోధన సంస, అదిలాబాద్

అల్పపీడనం ప్రభావంగా కురుస్తున్న వర్షాలు ప్రధానంగా పత్తి, సోయా పంటల దిగుబడి పై ఆశలు పెంచాయి. పంట ఎదుగుదల నేపథ్యంలో పక్షం రోజుల్లోనే పత్తి, సోయబిన్, కంది పంటలకు పూత, కాత విరివిగా కాసే అవకాశం ఉంది. రైతులు చీడపీడల బెడద లేకుండా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటించి సస్యరక్షణ చర్యలుచేపట్టాలి.

# ఎద్దు గానుగ నూనె.. ఆరోగ్యానికి ఎంతో మేలు!

సంప్రదాయ పద్ధతికి ఆధునికత జోడింపు..

ప్రజారోగ్యమే లక్ష్యంగా నిధి నేచురల్ ఫార్మింగ్..

పల్లీలు, నువ్వులతో స్వచ్ఛమైన నూనె తయారీ..

సహజ వ్యవసాయంతో ఆదర్శంగా నిలుస్తున్న తోట రాణి-శ్రీధర్ దంపతులు..



**ఆదిలాబాద్ తలమడుగు, సెప్టెంబర్ 13(లోకల్ గైడ్):** మారుతున్న ఆహారపు అలవాట్లు, వంట నూనెల వినియోగంలో నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో సంప్రదాయ పద్ధతుల్లో తయారయ్యే గానుగ నూనెలకు మళ్లీ ఆదరణ పెరుగుతోంది. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామ శివారులోని వ్యవసాయ పంట పొలంలో తోటరాణి-శ్రీధర్ దంపతులు రూ. 7 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నిధి నేచురల్ ఫార్మింగ్ ఎద్దు గానుగ నూనె తయారీ కేంద్రం ఈ దిశగా ప్రత్యేకతను చాటుకుంటోంది.

జిల్లాలోనే తొలి గానుగ నూనె కేంద్రం

పూర్వం గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ పద్ధతిలో గానుగ నూనెను తయారు చేసుకునే వారు. కాలక్రమేణా ఆధునిక నూనెల వినియోగం పెరగడంతో ఈ సంప్రదాయం కనుమరుగవుతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాతకాలపు సంప్రదాయాన్ని తిరిగి తీసుకువచ్చి, ఎద్దుగానుగ ద్వారా సహజ పద్ధతిలో నూనె తయారు చేస్తుండటం విశేషం. ప్రస్తుతం ఈ కేంద్రంలో పల్లీ, నువ్వుల నూనె తయారు చేస్తున్నారు. 15 కిలోల పల్లీలు లేదా నువ్వులను గానుగలో వేయగా సుమారు 6 కిలోల నూనె లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. గానుగలో నూనె తీసిన అనంతరం మిగిలే పిండి పదార్థంలో ప్రోటీన్లు ఉంటాయని, దీనితో బెల్లము కలుపుకొని లడ్డులను చేసుకోవచ్చని లేని మనుషులు తినవచ్చు మరియు దానిని రైతులకు అందించి పశువుల వినియోగించుకోవచ్చు వివరించారు. దాణాగాతక్కువ వేడితో... సహజ రుచి, వాసనకు ప్రాధాన్యం గానుగ పద్ధతిలో విత్తనాలను అధిక వేడికి గురిచేయకుండానూనెను తీయడం వల్ల విత్తనాల సహజ రుచి, వాసన, రంగు ఎక్కువగా నిలిచే అవకాశం ఉంటుంది. పల్లీలు, నువ్వులు వంటి విత్తనాల్లో సహజంగా ఉండే కొవ్వు ఆమ్లాలు ఆహారంలో భాగంగా శరీరానికి శక్తిని అందిస్తాయి. అయితే ఏ నూనె అయినా పరిమిత మోతాదులో వినియోగించడం, సమతుల ఆహారపు అలవాట్లు పాటించడం ఆరోగ్యానికి ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వంటనూనెను ఎక్కువ కాలం నిల్వ ఉంచడం. పదేపదే వేడి చేసి వినియోగించడం.వంటి అలవాట్లకు దూరంగా ఉండటం ఆరోగ్యపరంగా మంచిదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. నువ్వులు, వేరుశెనగ, కొబ్బరి, ఆముదం వంటి విత్తనాలతో సంప్రదాయ పద్ధతిలో గానుగ నూనెలను తయారు చేసే ఉద్దేశం తమకుఉందన్నారు. వ్యవసాయంలోనూ సహజ పద్ధతులే నూనె తయారీతో పాటు తోటరాణి - శ్రీధర్ దంపతులు తమ వ్యవసాయ క్షేత్రంలోనూ సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ కూరగాయలను పండిస్తున్నారు. దీంతోపాటు సహజ పద్ధతిలో కందిపంటను సాగు చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ఉపయోగపడే ఉత్పత్తిని తయారు చేయడంతో పాటు వ్యవ సాయంలోనూ సహజ పద్ధతులను ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కలెక్టర్ అభినందన.. సహజ ఉత్పత్తులకు ప్రోత్సాహం రెండు రోజుల క్రితం జిల్లా పాలనాధికార్ రాజర్ష్ షా నిధి తీసుకుంటామని నేచురల్ ఫార్మింగ్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని సందర్శించి సంప్రదాయ పద్ధతిలో స్వచ్ఛమైన నూనె తయారు చేస్తున్న ఉత్పత్తిదారులను అభినందించారు. ఇలాంటి సహజ ఉత్పత్తుల తయారీ యూనిట్లకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటు ందని, సబ్సిడీతో కూడిన రుణాలు అందించేందుకు చర్యలు సూచించినట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయాన్ని కాపాడుతూ.. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ.. ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించే దిశగా నిధి నేచురల్ ఫార్మింగ్ ముందుకు సాగుతోంది.

లాభాల కంటే ప్రజారోగ్యమే లక్ష్యం -వ్యవస్థాపకురాలు తోటరాణి

నిధి నేచురల్ ఫార్మింగ్ వ్యవస్థాపకురాలు తోటరాణి మాట్లాడుతూ.. నిధి నేచురల్ ఫార్మింగ్ను ప్రారంభించాలనే ఆలోచన తనదేనని, కుటుంబ సభ్యులంతా సహకరించారని తెలిపారు. లాభాల కోసం కాకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్పత్తిని ప్రారంభించామని చెప్పారు. సుమారు రెండు నెలల క్రితం కేంద్రాన్ని ప్రారంభించామని, ప్రస్తుతం క్రమంగా వినియోగదారులు వస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పల్లీ నూనె కిలో రూ.450, నువ్వుల నూనె కిలో రూ.550 చొప్పున వినియోగదారులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రానికి మరింత ఆదరణ లభిస్తే భవిష్యత్తులో కొబ్బరి, కుసుమ, ఆముదం తదితర నూనెలను కూడా సంప్రదాయ పద్ధతిలో తయారు చేసి ప్రజలకు అందించాలనే ఆలోచన ఉందన్నారు..

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని కోరారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు తదితర ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన ప్రదేశాల్లో సురక్షితంగా నిర్వహించాలని తెలిపారు. శ్రీ వినాయకుని కృపాకటాక్షాలతో జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సర్వతోముఖ అభివృద్ధి, శ్రేయస్సు చేకూరాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## మట్టి గణపతికి.. 70 ఏళ్లు..!



**గ్రామమంతా ఒకే మాట.. మట్టి గణపతి మేలంట**

**ఏళ్లుగా మట్టి గణపయ్యను కొలుస్తున్న వైనం.**

**ఆదర్శం లెండిజాల గిరిజనం**

**ఆదిలాబాద్ జిల్లా జైనూర్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13:** గణేష్ నవరాత్రి ఉత్సవాలంటే చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు వేడుకలకు సిద్ధమవుతారు. పల్లెలు, పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా వినాయక చవితి సందడి కనిపిస్తోంది. అయితే ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని మారుమూల గిరిజన గ్రామం లెండిజాల ఆదర్శంగా నిలుస్తోంది. ఈ గ్రామానికి చెందిన ఆదివాసీలు గత 70 ఏళ్లుగా నిరంతరాయంగా మట్టి గణపయ్యను ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పూర్వీకుల సంప్రదాయమే.. పర్యావరణ పరిరక్షణ బాట గ్రామస్థులంతా కలిసికట్టుగా, కలుపుగోలుగా ఒకే మాటపై నిలిచి ఏళ్ల తరబడి మట్టి గణపయ్యను కొలుస్తున్నారు. ప్రకృతిని ఆరాధించే ఆదివాసీలు తమ పూర్వీకులు పాటించిన సంప్రదాయాన్ని తుచ తప్పకుండా కొనసాగిస్తున్నారు. పండుగలో భక్తితో పాటు ప్రకృతిపై తమకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు. మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుతున్నారు. పూర్వీకుల సంప్రదాయమే.. పర్యావరణ పరిరక్షణ బాట గ్రామస్థులంతా కలిసికట్టుగా, కలుపుగోలుగా ఒకే మాటపై నిలిచి ఏళ్ల తరబడి మట్టి గణపయ్యను కొలుస్తున్నారు. ప్రకృతిని ఆరాధించే ఆదివాసీలు తమ పూర్వీకులు పాటించిన సంప్రదాయాన్ని తుచ తప్పకుండా కొనసాగిస్తున్నారు. పండుగలో భక్తితో పాటు ప్రకృతిపై తమకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు. మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుతున్నారు.

## పర్యావరణ హితానికి ప్రాధాన్యం



కాలక్రమేణా వినాయక విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగుల వినియోగం పెరగడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు, ప్రకృతి ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాజికవేత్తలు, ప్రకృతి ప్రేమికులు పర్యావరణహిత వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. అయితే లెండిజాల గ్రామ ఆదివాసీలు మాత్రం ఎలాంటి ప్రచారం, ఒత్తిడి లేకుండానే స్వచ్ఛందంగా మట్టి గణపయ్యను కొలుస్తూ పర్యావరణ హితానికి పాటుపడుతున్నారు.

## ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు

గ్రామంలోని ప్రతి కుటుంబం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావడం ఇక్కడి ప్రత్యేకత. కుల, వర్గ భేదాలకు అతీతంగా గ్రామస్థులంతా ఒకే చోట చేరి గణనాథుడిని పూజిస్తారు. ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. భక్తి, సంప్రదాయంతో పాటు ప్రకృతిని కాపాడుకోవాలనే సందేశాన్ని లెండిజాల ఆదివాసీలు తమ ఆచరణ ద్వారా చాటుతున్నారు. 70 ఏళు ్లగా మట్టి గణపయ్యను కొలుస్తూ వస్తున్న ఈ గ్రామం.. పర్యావరణహిత వినాయక చవితికి ఆదర్శంగా నిలుస్తోంది.

## కోతులారం లో ఘనంగా బీరప్ప బోనాలు



**ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రతినిధి మునుగోడు, సెప్టెంబర్ 13 (లోకల్ గైడ్):** మునుగోడు మండల పరిధిలోని కోతులారం గ్రామం లో కురుమల కుల దైవం బీరప్ప స్వామి బోనాలను కనుల పండువగ ఆదివారం నిర్వహించారు. మహిళలు బోనాలను భక్తి శ్రద్ధలతో ఎత్తుకొని బొడ్రాయి వద్ద ప్రదిక్షణలు చేసి అనంతరం ర్యాలీగా వెళ్లి బీరప్ప ఆలయం వద్ద స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. దారి వెంబడి ఒగ్గు కళాకారుల డోలు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు అందరినీ అలరించాయి. ఉత్సవాల్లో పెద్ద కురుమ మిరియాల మల్లేష్ ,సెల్వోజి మైల బీరప్ప, గ్రామ సర్పంచ్ జాల జంగయ్య , మైల మల్లేష్ , కనకాల శ్యామ్ , గుజ్జ కృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## పట్టభద్రుల గొంతుకగా గడల శ్రీనివాస్!

సింగరేణి జనసేన శ్రేణుల భారీ హాజరు.. విద్యార్థులు, పట్టభద్రుల సమస్యలపై ప్రత్యేక దృష్టి




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్):** ఖమ్మం నగరంలోని ఎంబీ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన జనసేన తెలంగాణ శంఖారావం సభకు సింగరేణి మండల జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పట్టభద్రులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ గడల శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారని జనసేన నాయకులు తెలిపారు. ఉన్నత విద్య పూర్తిచేసుకున్న పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ సమస్య, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు కృషి చేయాలనే లక్ష్యంతో గడల శ్రీనివాస్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని నాయకులు వివరించారు. వైద్యరంగంలో తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవాన్ని ప్రజా సేవలోనూ కొనసాగిస్తూ విద్యార్థులు, పట్టభద్రుల సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపించాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా గడల శ్రీనివాస్ జనసేన కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ పట్టభద్రులు, విద్యార్థులు, యువతతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్ గౌడ్, ప్రచార కార్యదర్శి సాగర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధా రామ్, రాజలింగం, హీరో తనీష్ అల్లాడి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి మండలానికి చెందిన పురం అంజయ్య, భరోత్ కళ్యాణ్, బడుగు శ్రీనివాస్ యాదవ్, మొగిలిచర్ల రాంబాబు, రామరాజు, రవి తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై గడల శ్రీనివాస్‌కు మద్దతు తెలిపారు. పట్టభద్రులు, విద్యార్థుల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ జనసేనను ప్రజలకు మరింత చేరువ చేయాలని నాయకులు పేర్కొన్నారు.

## సూధనపల్లి పాఠశాలలో మట్టి వినాయకుల ఎకో ఫ్రెండ్లీగణపతి తయారీ ..





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూధనపల్లి గ్రామంలో - ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు - మట్టి వినాయకులే ముద్దు... అని పిలుపు - ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్ కురవి మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సూధనపల్లి లో విద్యార్థులందరూ మట్టి వినాయకులను( ఎకో ఫ్రెండ్లీ గణపతి) తయారు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ తెలుగు అయిన చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారైన వినాయకుల వాళ్ళ నీటి కాలుష్యం పెరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి.శుభ, కె. సారంగం, ఏ .ప్రగతి,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ రేఖ మాధవి, ఆయా నీలం వాసవి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎలమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో నిలిచిన నీటిని తొలగించిన భారత రాష్ట్ర సమితి కౌన్సిలర్లు

శారద సురేష్ యాదవ్.రావుల వినయ్ రెడ్డి



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు వీధుల్లో వర్షపు నీరు భారీగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన బిఆర్ఎస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి మరియు 10 వార్డు కౌన్సిలర్ మేకల శారద సురేష్ యాదవ్ వెంటనే స్పందించారు. తమ వార్డులో ?రోడ్డు మరియు డ్రెయినేజీ (కాలువ) నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి రాకపోకలకు ఆటంకం కలిగింది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్లు సమయస్ఫూర్తితో వ్యవహరించి, వెంటనే జీజదీ (జెసిబి) ని రంగంలోకి దించి నిలిచిపోయిన నీరు ముందుకు సాగిపోయేలా కాలువ దారిని సుగమం చేసి, రోడ్డుపై నిలిచిన నీటిని పూర్తిగా తొలగించారు. ?సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పందించి నిలిచిన నీటిని తొలగించిన కౌన్సిలర్లు రావుల వినయ్ రెడ్డి, మేకల శారద సురేష్ యాదవ్, మున్సిపాలిటీ కార్మికులకు లకు స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తెలిపారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు:గుడిపూడి తిరుమల రావు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండల ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సింగరేణి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వినాయకుడి అనుగ్రహంతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, మండలంలో ప్రతి కుటుంబానికి వినాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని గుడిపూడి తిరుమల రావు ఆకాంక్షించారు.

# రైతాంగ సమస్యలపై.. చలో ఖమ్మం!

ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్




**కారేపల్లి, సెప్టెంబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్):** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కారేపల్లి మండలం పేరుపల్లి, జమాన్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వై. ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని ఆరోపించారు. రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ నెల 28న భారీ ప్రదర్శన, బహిరంగ సభతో పాటు 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలకు రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆలెం గురవయ్య, వెంకన్న, చంద్రయ్య, బాటయ్య, రాంబాబు, పెద్ద చంద్రయ్య, లక్ష్మక్క, జోగమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీల దళపతి నిరంతరం బీసీల కోసం 50 సంవత్సరాల ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పెద్ద గడియారం వద్ద ఘనంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగుల సంఘం బీసీటీయూ ఉపాధ్యాయుల సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది . బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బీసీల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు ఆర్ కృష్ణ అన్న 25 గా జీవోలు చేయించిన ఘనత 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు సాధించిన ఘనత అభివృద్ధి ఆత్మ గౌరవ రాజ్యాధికార దిశగా పోరాటం చేస్తున్న గురుకుల పాఠశాలను హాస్టల్ బడుగు బలహీన వర్గాలకు విద్య లేనిదే రాజ్యాధికారం రాదనే దేశం దిశగా నమ్మి బడుగు బలైన వర్గాలని అభివృద్ధి పథంలో నడిపే దిశగా 2008లో ఆమరణ దీక్ష తీసి బీసీలకు అగ్రవర్ణ పేదలకు ఇన్కమ్ సర్టిఫికెట్ కాస్ట్ ఉన్నట్లయితే పూర్తి ఫీజు ప్రభుత్వం చెల్లిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడున్నటువంటి రాజశేఖర్ రెడ్డి గవర్నమెంట్లో ఈ ఫీజు అమల్లో రావడం జరిగింది ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు ఫీజు రిమెంబర్మెంటు పూర్తిగా చెల్లించు ఆదుకోవాలని ఎన్నో పోరాటాలు పోరాటం చేయడం జరుగుతుంది ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉన్నటువంటి 11 వేల కోట్ల ఫీజులు విడుదల చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో చట్టబద్ధత కల్పించాలని దేశ ప్రధాని మోడీ గారికి నల్గొండ బీచ్ జంక్షన్ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాన్ని ఈ దేశం ఈ రాష్ట్రం బాగు అభివృద్ధి చెందగానే దాన్ని దాటేస్తూ అగ్రవర్ణాలపై ఆధిపత్య కులాలు సొమ్ము చేసుకొని ఈ దేశ సంపదనను కొల్లగొడుతూ ఓటును నోటుకు కొనడం జరుగుతుంది ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాలు కళ్ళు తెరవాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో వేముల ఎల్లయ్య దళిత కవి గుండు వెంకటేశ్వర్లు కూరెల్ల విజయ్ కుమార్ మామిడి పద్మ జేరిపోతుల రమేష్ గౌడ్ పుట్ట ఎంకన్న ఎలక్ట్రిసిటీ బిసి జనరల్ సెక్రటరీ ఊట్కూరుగిరి బిసి టు యు జిల్లా అధ్యక్షుడు తిరందాస్ స్త్ర రామదాస్ ప్రధాన కార్యదర్శి నల్ల పోతు శ్రీనివాస్ యాదవ్ జూతీబ ర్ఘ్వ అసోసియేషన్ అధ్యక్షుడు పగుడోజు నాగభూషణ చారి కుకుడాల ఏడుకొండలు. బక్కతట్ల వెంకన్న.వల్ల కీర్తి శ్రీనివాస్ చిట్టి మల్ల దశరథ రాజా. వీరమల్లు నాగరాజ్ గౌడ్ నల్పరాజు కాశీపతి రుద్ర లక్ష్మీనారాయణ గంజి రాధా యాదగిరి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ విద్యార్థి సంఘం మోహన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబర జీవితం, నిస్వార్థ సేవకు చంద్రం గారు నిలువెత్తు నిదర్శనం



**భద్రాచలం, జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్) :** భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ టీవీఆర్ చంద్రం 20వ వర్ధంతి సందర్భంగా విడుదల చేసిన స్మారక పుస్తకంలో మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు తన అనుభవాలను, చంద్రంతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి చంద్రం చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చంద్రంతో తన తొలి పరిచయం కూనవరంలో జరిగిందని పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. ఇద్దరిదీ ఒకే స్వగ్రామమని, అప్పట్లో చంద్రం దర్జీగా పనిచేసేవారని, తాను విద్యార్థిగా ఉండేవాడినని గుర్తుచేశారు. 1953లో భద్రాచలంలో భారీ వరదలు వచ్చిన సమయంలో హెడ్మాస్టర్ బుచ్చిరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాల్లో తాను పాల్గొన్నానని, ఆ సమయంలోనే విద్యార్థి ఫెడరేషన్లో చేరానని వివరించారు. అప్పటికే చంద్రం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో నాయకుడిగా ఉన్నారని తెలిపారు. చంద్రం సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ ఏజెన్సీ ప్రాంతాల్లో పార్టీని నిర్మించారని పువ్వాడ పేర్కొన్నారు. సరైన తిండి, నిద్ర, రవాణా వంటి కనీస సౌకర్యాలు లేకపోయినా అడవుల్లో తిరుగుతూ ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని బలోపేతం చేశారని అన్నారు. తాను చదువుకోవడానికి విజయవాడ వెళ్లే సమయంలో చంద్రం ఎంతో ప్రోత్సహించారని, 1955 ఎన్నికల సమయంలో ఆయనతో కలిసి సైకిల్పై ప్రచారం చేసిన అనుభవాలను గుర్తుచేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో రాజకీయ సిద్ధాంతాలను నేర్చుకోవడానికి కంభంపాటి, ఏటుకూరి బలరామమూర్తి వంటి నాయకుల రాజకీయ తరగతులకు హాజరయ్యానని పువ్వాడ తెలిపారు. తాను న్యాయవాదిగా చదవాలని చంద్రం, ఇతర నాయకులు కోరుకున్నారని, పార్టీకి చదువుకున్న న్యాయవాదులు అవసరమని తనను ప్రోత్సహించారని చెప్పారు. తాను విజయవాడలో డిగ్రీ, హైదరాబాద్లో న్యాయ విద్య అభ్యసించడానికి చంద్రం ప్రోత్సాహం ఎంతో ఉపయోగపడిందన్నారు. చంద్రం వ్యవసాయ కార్మిక సంఘంలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారని, అనంతరం సీపీఎంలో కీలక నాయకుడిగా కొనసాగారని పువ్వాడ తెలిపారు. పదవులు, ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. భద్రాచలంలో చంద్రం నివసించిన సాధారణ పాత పెంకుటిల్లును ప్రస్తావిస్తూ, ఆయన నిరాడంబర జీవనానికి అది నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ చీలిపోయిన తర్వాత తామిద్దరూ వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ వ్యక్తిగత ఆత్మీయత మాత్రం ఎప్పుడూ తగ్గలేదని పువ్వాడ చెప్పారు. చంద్రం తనపై ఎప్పుడూ ద్వేషపూరితంగా మాట్లాడలేదని, తాను చదువుకున్న వ్యక్తిగా కష్టపడుతున్నాడని చెప్పేవారని గుర్తుచేశారు. చంద్రం, తహసీల్దార్లు తన రాజకీయ గురువులని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని కమ్యూనిస్టులందరికీ చంద్రంగారే గురువని పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉద్యమం చేపడితే సమస్య పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గకుండా పోరాడటం చంద్రం ప్రత్యేకత అని అన్నారు. తునికాకు పోరాటం ఇందుకు మంచి ఉదాహరణగా పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన రవాణా, ఆహారం, తాగునీరు వంటి సౌకర్యాలు లేకపోయినా అనారోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం తిరిగారని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమానికి చంద్రం వంటి నాయకులు పునాదులు వేశారని, తమ తరం ఆ పునాదులపై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిందని పువ్వాడ అన్నారు. ఏజెన్సీ ఉద్యమానికి చంద్రం వంటి నాయకులు ఆద్యులు, ఆది పురుషులని పేర్కొంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. చంద్రంతో తనకు ఉన్న అనుబంధం జీవితాంతం మరువలేనిదని పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు.

## పేటలో 74వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 13:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం 74వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. లయన్ సత్యనారాయణ దూత్ కూరుతు రాధిక జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్చేశారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:1.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## 17 సెప్టెంబర్ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్



**సెప్టెంబర్ 13:సెప్టెంబర్ 17 :** తెలంగాణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండు రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారతదే శానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం లభిస్తే, హైద రాబాద్ సంస్థానానికి సెప్టెం బర్ 17, 1948న విముక్తి లభించిందన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రజలు, రైతు లు, యువత, మహిళలు స్వేచ్ఛ కోసం అనేక త్యాగా లు చేశారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలక మైన రోజని, హైద రాబాద్ సంస్థానం భారత యూని యన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని తెలం గాణ విమోచన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అమర వీరుల త్యాగాలను భావిత రాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నా రు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించ డం సరికాదని అన్నారు. అమరవీ ఎలులకు తగిన గౌరవం కల్పించాలని కాంగ్రె స్ ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికం గా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించే వరకు బీజేపీ తన పోరా టాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ విమోచనం కోసం పోరాడిన వీరుల త్యాగాలను నేటి తరం ఎప్పటికీ మర్చిపోకూ డదన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను ప్రతి గ్రామానికి, ప్రతి విద్యార్థికి చేరేలా కార్య క్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరా టంలో పాల్గొన్న వీరుల చరి త్రను పాఠ్యాంశాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా భావిత రాలకు తెలియజేయాలని అన్నా రు.తెలంగాణ విమో చన పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవి స్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నా రు. సెప్టెంబర్ 17ను తెలం గాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.

ఫోటో రైట్ అప్: 2.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి

## జిల్లా ప్రజలకు ఎస్పి వినీత్ వినాయకచవితి శుభాకాం క్షలు

గణేష్ నవరాత్రి ఉత్స వాలను ఆనందంగా జరుపుకోవాలి.

డి జే లకు అనుమతి లేదు, నిబంధనలు ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు.




**నారాయణపేట సెప్టెంబర్ 13 :** గణేష్ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా నారా యణపేట జిల్లా ప్రజలంద రికీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హార్దిక శుభాకాంక్షలు తెలి పారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఆనందో త్సాహాలతో నిర్వహించు కోవాలని ఆయన ఒక ప్రక టనలో కోరారు.గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు. మండ పాలను ఏర్పాటు చేసే సమ యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవడంతో పాటు, స్థల యజమానుల అను మతి తీసుకోవాలని, విద్యు త్ వైర్లు,కనెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫైర్ సేఫ్టీ చర్యలు తప్పని సరిగా పాటించాలని తెలి పారు.గణేష్ విగ్రహ ప్రతిష్ఠా పనకు పోలీస్ పోర్టర్ లో నమోదు చేసుకొని ఇన్ఫర్మే షన్ ఇవ్వాలని శోభాయా త్రలు, నిమజ్జన కార్యక్రమా లకు ముందుగానే పోలీసు ల అనుమతి తీసుకోవాల ని, నిమజ్జన మార్గాన్ని పోలీసులకు తెలియజేయా లని అందుకు పోలీసు శాఖ ప్రటిష్ట బందోబస్తు ఏర్పా టు చేయడం జరుగుతుం దని తెలిపారు. సౌండ్ సిస్టమ్‌ను ప్రభుత్వం నిర్దేశిం చిన పరిమితుల్లోనే విని యోగించాలని,డి జేలకు ఎలాంటి అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మహిళలు, భక్తుల భద్రత దృష్ట్యా మండపాల వద్ద సి సి టి వి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసు లతో సమన్వయం చేసుకో వాలని, ప్రతి గణేష్ మండ పం వద్ద విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. పోలీ సు అధికారులు మండపా లను తనిఖీ చేసినప్పుడు పాయింట్ పుస్తకంలో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారని తెలిపా రు.అనుమానాస్పదంగా కనిపించే బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు లేదా ఇతర వస్తు వులు ఎక్కడైనా కనిపిస్తే వాటిని ఎట్టి పరిస్థితు ల్లోనూ తాకకుండా వెంటనే సమీప పోలీసులకు సమా చారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని, ఏదైనా అను మానాస్పద సమాచారం ఉంటే ముందుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అన్ని మతాల ప్రజలతో సఖ్యతగా, పరస్ప ర గౌరవంతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వినియో గించాలని జిల్లా ఎస్పీవిజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందం తో జరుపుకొని నారాయణ పేట జిల్లాను శాంతి, సామ రస్యాలకు ఆదర్శంగా నిల బెట్టుదాం. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిం చాలి అని ఎస్పీ కోరారు.

ఫోటో రైట్ అప్:3.ఎస్పి వినీత్

## విఘ్నేశ్వరుడి పూజకు రావాలని ఎమ్మెల్యే ను కోరిన మాజీ కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 13:** వనపర్తి పట్టణం పాలిటెక్నికల్ కళాశాల దగ్గర ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం దగ్గర పూజ కార్యక్రమానికి రావాలని మాజీ పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని నందిహిల్స్ లోని ఆయన నివాస గృహంలో కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా హాజరవుతానని గణేష్ ఉత్సవాలలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. చీర్ల చందర్ కాంగ్రేస్ పా ర్టీ నుంచి బహిష్కరించిన తర్వాత మొదటి సారి ఎమ్మెల్యే ను కలసి నవరాత్రి ఉత్సవాల కు రావాలని కోరడంతో పట్టణ కాంగ్రేస్ పార్టీ శ్రేణుల్లో చర్చ మొదలైంది. ఎమ్మెల్యేను కలసి ఆహ్వాన పత్రిక ఇవ్వడం ఓకొస మెరుపు. ఆయన తో పాటు కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, రవి యాదవ్, కృష్ణ బాబు,కాంగ్రేస్ పట్టణ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వ్యక్తిగత భద్రతా అధికారి జగదీశ్వర్ రెడ్డి

కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తన వ్యక్తిగత భద్రతా అధికారి జగదీశ్వర్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందడంతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించిప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన తో పాటు పెద్దమందడి మండల గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## పేదలకు వైద్య భరోసా.. ఆపన్నులకు అండగా ప్రజా ప్రభుత్వం

**229 మంది లబ్ధిదారుల కు సి ఎం సహస్యనిధి చెక్కుల పంపిణీ**



**నారాయణపేట సెప్టెంబర్ 13:** మక్తల్ పట్టణంలోని మంత్రి వాకిటి శ్రీహరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం 229 మంది లబ్ధిదారులకు 88 లక్షల 97 వేల 890 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబా లకు ఆర్థిక సహాయం అందించేందుకు సీఎంఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడు తూ. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహా యం అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవ సరమైన సంక్షేమ పథకా లను సమర్థవంతంగా అందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకా లను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలిపా రు.

ఫోటో రైట్ అప్:5.చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీహరి

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**నిర్మల్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13(నిర్మల్) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.



## ప్రగాఢ సంతాపం తెలియపరిచిన ప్రజా ట్రస్ట్ చైర్మన్

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 (నిర్మల్) :** ఈ రోజు స్థానిక భైంసా పట్టణానికి చెందిన రమేష్ జోవర్ గారు అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పాటిల్ గారు వారి నివాసానికి చేరుకొని, వారి మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, అదే విధంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని కోరారు. వీరితో పాటు కౌన్సిలర్ దిలీప్ గారు పాల్గొనడం జరిగింది .

## వికసిత భారత్ నిర్మాణానికి యువతే పునాది -బీజేపీ నాయకురాలు రావు పద్మ రెడ్డి

**హనుమకొండ 4వ డివిజన్‌లో బీజేపీలోకి భారీ చేరికలు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 4వ డివిజన్ రెడ్డి కాలనీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడిందని తెలిపారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గొర్రె ఓం ప్రకాష్ నేతృత్వంలో, డివిజన్ అధ్యక్షులు రేవంత్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ కాంటెస్ట్ అభ్యర్థి రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెడ్డి కాలనీ, యాదవ్ నగర్ ప్రాంతాల నుండి జంగా చరణ్ యాదవ్ నేతృత్వంలో దాదాపు 50 మంది యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, బీజేపీ సైద్ధాంతిక విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు రావు పద్మ రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ… "వికసిత భారత్ నిర్మాణానికి యువతే పునాది" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ లక్ష్య సాధన కోసం యువత ముందుండి నడవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు శివ, ఏడుకొండలు, ప్రభాకర్ రెడ్డి తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని..

**ప్రకృతిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే నాయిని**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ: పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించాలనే సంకల్పంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మట్టి గణపతులను పంపిణీ చేశారు. పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా, ప్రకృతికి హాని కలగకుండా మట్టి గణపతులను పూజించాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పెట్టుబడి దారి సమాజాన్ని మార్చాలికె.

**మాస్ లైన్ జిల్లా జిల్లా నాయకులు కాశీనాథ్**



**నారాయణపేట సెప్టెంబర్ 13:** సమాజంలో నేడు కొనసాగుతున్న పెట్టుబడి దారి సమాజాన్ని మార్చాల ని సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని సిపిఐ( ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు కాశీనాత్ పిలుపునిచ్చారు. నారాయ ణపేట జిల్లా బిజ్వార్ గ్రామంలో శ్రామిక భవన్ లో జరిగిన మాస్ లైన్ పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ త రగతులకు హాజరై ' "మార్క్సిస్ట్ రాజకీయ అర్థశాస్త్రం"' (శ్రమ, సరుకు) అనే అంశాన్ని ఆదివారం ఆయన బోధించారు. ఈ క్లాసులో భాగంగా నేడు బోధిస్తు, కొనసాగుతున్న టువంటి ఆర్థిక శాస్త్ర సూత్రాలు పెట్టుబడిదారి సమాజం కోసం పనిచేస్తు న్నాయనీ, అలా కాకుండా శ్రామిక వర్గం , మనుషులం తా సమానంగా ఉండే వ్యవస్థ కోసం పనిచేసే మార్క్సిస్టు అర్థశాస్త్రాన్ని తీసుకురావాలని అందుకో సం ప్రతి వ్యక్తి కృషి చేయా లని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద పెట్టుబడి దారులు నేడు ప్రకృతి సహజ సిద్ధంగా దొరికే భూమి, నీరు, గాలి ఇలాంటి అన్నింటిపై పట్టు సాధించి వాటిని సరుకుగా మార్చి స్వలాభం కోసం అమ్ముతున్నారు. ఇదే సరిఅయిన పద్ధతని చెపుతా, కార్మికుల శ్రమను దోచి కుబేరులుగా ఎదుగు తున్నారు. కానీ ఇరవై నాలుగు గంటలు శ్రమ చేసే కార్మికులకు అరకొర వేతనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. శ్రమని దోచుకోవడమే హక్కు భావిస్తు ప్రశ్నించిన వారిపై నిర్బంధం విడిస్తు న్నారు. ఇది ముమ్మాటికి తప్పని శ్రామికుల శ్రమపై పెట్టుబడిదారులు ప్రపంచ కుబేరులుగా ఎదుగుతు న్నారని అన్నారు. వారి సంపాదనంత కార్మికుల శ్రమినని దానిని మనం మర్చిపోరాదని అన్నారు. కావున మనం ఆ సంప దను ఆక్రమించుకోవడానికి ప్రజలను నిరంతరం చైతన్యవంతం చేస్తూ పెద్ద పోరాటం చేయాలని పిలు పునిచ్చారు. దేశ సంపదను, ఆర్థిక వనరులను ప్రభుత్వ సంస్థలను ఆదాని, అంబా నీ లాంటి పెట్టుబడుదా రులకు కట్టబెడుతూ, ప్రజ లకు నిత్యాసర సరుకులు, పరితమైన ధరలు పెంచు తూ ప్రజల నడ్డి విరుస్తున్న ది దీనిని మనం అర్థం చేసుకొని నిత్యం ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమ సమాజం కోసం పోరాడా లన్నారు. ఈ క్లాసులలో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం. కృష్ణ, నారాయణ పేట్ జిల్లా కార్యదర్శి బి.రాము, జిల్లా నాయ కులు సలీం , కాలేశ్వర్, కె.కాశీనాథ్, బోయిన్ పల్లి రాము, యాదగిరి , జయ ,రామకృష్ణ, బి. నర్సింహా, కొండా నరసిం హులు, చెన్నారెడ్డి , భగవంతు , మండల కార్యదర్శి సిద్దు, రైతు సంఘం నాయకులు చంద్రములు, పాత పల్లి సర్పంచ్ టెరెప్ప, వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, బిజ్వార్ మాజీ సర్పంచ్ సావిత్రమ్మ, ప్రగతిల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు శారద, కార్మిక సంఘం నాయకులు ఏజీ భుట్టో, మాజీ ఉప సర్పంచ్ పోర్ల నరసింహులు, కోళ్ల కృష్ణయ్య, బాలకిషన్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.సమావేశంలో మాట్లాడుతున్న కాశినాత్

## 200 అడుగుల రహదారి మణికొండ రియల్ ఎస్టేట్‌కు కొత్త మలుపు

**మణికొండ--పుప్పాలగూడ--అవతార్ సర్కిల్ మధ్య మెరుగుపడనున్న అనుసంధానం**

**మౌలిక వసతులతో పెరగనున్న నివాస, వాణిజ్య ప్రాధాన్యం**

**2030 నాటికి ప్రీమియం నివాస ప్రాంతంగా మారే అవకాశం**

**బిమెరుగైన రహదారి అనుసంధానం ఏర్పడితే ఈ ప్రాంతాల అభివృద్ధి మరింత విస్తృత పరిధిలోకి వెళ్లే అవకాశం ఉందని జె-వన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పీ మేనేజింగ్ డైరెక్టర్ జ్ఞాన దేవ్ రెడ్డి, అశోక్ కుమార్ కె మండా**




**మణికొండ సెప్టెంబర్ 13(లోకల్ గైడ్ ప్రతినిధి) :** హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మణికొండ, పుప్పాలగూడ, అవతార్ సర్కిల్ ప్రాంతాలు మరో కీలక మౌలిక వసతుల మార్పుకు సిద్ధమవుతున్నాయి. ఈ మూడుప్రాంతాలను అనుసంధానించే ప్రతిపాదిత 200 అడుగుల వెడల్పు ప్రధాన రహదారి పూర్తయితే కేవలం ట్రాఫిక్ సమస్యల పరిష్కారం లభించడమే కాకుండా, మొత్తం కారిడార్ రియల్ ఎస్టేట్ స్వరూపం మారే అవకాశం ఉందని మార్కెట్ పరిశీలనలు సూచిస్తున్నాయిఈ నేపథ్యంలో మణికొండ--పుప్పాలగూడ--అవతార్ సర్కిల్ మధ్య మెరుగైన రహదారి అనుసంధానం ఏర్పడితే ఈ ప్రాంతాల అభివృద్ధి మరింత విస్తృత పరిధిలోకి వెళ్లే అవకాశం ఉందని జె-వన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పీ మేనేజింగ్ డైరెక్టర్ జ్ఞాన దేవ్ రెడ్డి నల్లా, అశోక్ కె. మండా అభిప్రాయపడ్డారు. విస్తృత ప్రధాన రహదారి ప్రతిపాదన కార్యరూపం దాల్చితే రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానిక నివాస, వాణిజ్య కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని వారు విశ్లేషించారు. ఇప్పటివరకు రహదారి అనుసంధానం, ట్రాఫిక్ రద్దీ, అంతర్గత రోడ్ల సమస్యలతో కొంత ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంతాలకు కొత్త రహదారి మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. ఫలితంగా నివాస ప్రాజెక్టులు, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలు, రిటైల్ సంస్థలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

**రహదారే కీలక మార్పుకు కేంద్రబిందువు**

మణికొండ నుంచి పుప్పాలగూడ మీదుగా అవతార్ సర్కిల్ వైపు వెళ్లే మార్గంలో ప్రస్తుతం ఎదురవుతున్న రద్దీ, రహదారి సమస్యలు స్థానికులకు చాలాకాలంగా ఇబ్బందికరంగా ఉన్నాయి. ప్రతిపాదిత 200 అడుగుల రహదారి ఈ సమస్యలను తగ్గించడంతో పాటు ప్రాంతీయకనెక్టివిటీనిమెరుగుపరచగలదనిభావిస్తున్నారు. ఒక ప్రాంతంలో రహదారి వెడల్పు, ప్రయాణ సమయం, ప్రధాన రహదారులకు అనుసంధానం వంటి అంశాలు మెరుగుపడినప్పుడు అక్కడి భూమి, వాణిజ్య స్థలాలు, నివాస ఆస్తులపై డిమాండ్ పెరగడం సాధారణంగా కనిపించే పరిణామం. మణికొండ కారిడార్‌లోనూ ఇదే తరహా మార్పు చోటుచేసుకునే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ పరిశీలకులు భావిస్తున్నారు.

**ఇప్పటికే మారుతున్న మణికొండ రూపురేఖలు**

దశాబ్దం క్రితం వరకు తక్కువ ఎత్తు నిర్మాణాలు, ప్రశాంతమైన నివాస వాతావరణంతో కనిపించిన మణికొండ ఇప్పుడు వేగంగా బహుళ అంతస్తుల నివాస సముదాయాల కేంద్రంగా మారుతోంది. అనేక భారీ అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉండగా, మరికొన్ని ఇప్పటికే నివాసితులకు అందుబాటులోకి వచ్చాయి. హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ఐటీ ఉద్యోగ కేంద్రాలకు సాపేక్షంగా దగ్గరగా ఉండటం, ఔటర్ రింగ్ రోడ్‌కు అందుబాటులో ఉండటం ఈ ప్రాంతానికి ప్రధాన ఆకర్షణగా మారాయి. ఐటీ ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు, పెట్టుబడిదారులు ఈ ప్రాంతాన్ని ప్రత్యామ్నాయ నివాస గమ్యస్థానంగా చూస్తున్నారు.

**టాలీవుడ్ తరలింపుతో పెరిగిన ప్రాంత ప్రాధాన్యం**

మణికొండకు సినీ, టెలివిజన్ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఆకర్షితులవుతున్నారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన ఫిల్మ్ స్టూడియోలకు సమీపం, ఔటర్ రింగ్ రోడ్‌కు సులభమైనఅనుసంధానం, నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు అనుకూలత వంటిఅంశాలుఇందుకుకారణాలుగాపేర్కొంటున్నారు. ఇది మొత్తం ప్రాంత జీవనశైలిలోనూ మార్పుకు దారితీస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. కొత్త రెస్టారెంట్లు, కేఫ్‌లు, ఫిట్‌నెస్ కేంద్రాలు, ప్రీమియం రిటైల్ సంస్థలు, ఇతర పట్టణ సౌకర్యాలు పెరుగుతున్న కొద్దీ మణికొండ ఒక ప్రత్యేకమైన అర్బన్ మైక్రో మార్కెట్‌గా రూపుదిద్దుకుంటోంది.

**హై-రైజ్ ప్రాజెక్టులతో కొత్త మార్కెట్**

గ్రీన్‌స్పేస్ మార్వెల్, వీవ్ రెసిడెన్సెస్, అపర్ణ జెనాన్, ఐడబ్ల్యూఏ వంటి ప్రీమియం బహుళ అంతస్తుల ప్రాజెక్టులు ఈ ప్రాంత రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. భారీ క్లబ్‌హౌస్‌లు, ఆధునిక సౌకర్యాలు, ఎత్తైన టవర్లు, మెరుగైన జీవనశైలిని అందించే ప్రాజెక్టులు మణికొండను సంప్రదాయ నివాస ప్రాంతం నుంచి ప్రీమియం హౌసింగ్ మైక్రో మార్కెట్‌గా మార్చే ప్రక్రియను వేగవంతం చేస్తున్నాయి. కొత్త రహదారి పూర్తయితే ప్రస్తుతం ప్రధాన రహదారులకు కొంత దూరంగా ఉన్న ప్రాంతాలకు కూడా మెరుగైన ప్రాప్యత లభించే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుత ప్రాజెక్టుల ప్రభావం కారిడార్‌లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశముంది.

**అద్దెల్లోనూ పెరుగుదల అంచనాలు**

అసెట్‌వాచ్ విశ్లేషణ ప్రకారం మణికొండ కారిడార్‌లో నివాస అద్దెలు 2020తో పోలిస్తే రానున్న సంవత్సరాల్లో గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా 2,700--3,200 చదరపు అడుగుల ప్రీమియం 3బీహెచ్‌కే అపార్ట్‌మెంట్‌లకు 2030 నాటికి నెలకు సుమారు రూ.95 వేల నుంచి రూ.1 లక్ష వరకు అద్దె స్థాయిలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. అదే సమయంలో 2,200 చదరపు అడుగుల 3బీహెచ్‌కే ఇళ్లకు కూడా అద్దెలు రూ.62--65 వేల పరిధికి చేరవచ్చని అంచనా పేర్కొంది. అయితే ఇవి భవిష్యత్ మార్కెట్ పరిస్థితులు, మౌలిక వసతుల పనుల పురోగతి, డిమాండ్, సరఫరా, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఆధారపడే సూచనాత్మక అంచనాలు మాత్రమే. వాస్తవ మార్కెట్ ధరలు భిన్నంగా ఉండే అవకాశం ఉంది.

**వాణిజ్య స్థలాలకు మరింత డిమాండ్?**

200 అడుగుల రహదారి పూర్తయితే గ్రౌండ్‌ఫ్లోర్ రిటైల్ స్థలాలకు అత్యధిక ప్రయోజనం కలిగే అవకాశం ఉందని విశ్లేషణ పేర్కొంటోంది. ప్రధాన రహదారిపై దుకాణాలు, రెస్టారెంట్లు, బ్యాంకులు, క్లినిక్‌లు, సర్వీస్ సంస్థలకు వినియోగదారుల రాక పెరిగితే వాణిజ్య అద్దెలపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అదేవిధంగా మొదటి అంతస్తుల్లో రెస్టారెంట్లు, ఫుడ్ అండ్ బేవరేజెస్, క్లినిక్‌లు, సెలూన్లు వంటి వ్యాపారాలకు డిమాండ్ పెరగవచ్చని అంచనా. 2వ నుంచి 4వ అంతస్తుల వరకు మైక్రో ఆఫీసులు, కో-వర్కింగ్ స్పేస్‌లు, ఫిన్‌టెక్, ఇన్సూరెన్స్ వంటి సేవా రంగాలకు అవకాశాలు పెరగవచ్చని విశ్లేషణ సూచిస్తోంది.

**మౌలిక వసతులే అసలు గేమ్‌చేంజర్**

మణికొండ భవిష్యత్ వృద్ధిలో 200 అడుగుల రహదారితో పాటు ప్రజా రవాణా, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్, పార్కులు, పాఠశాలలు,ఆరోగ్యసదుపాయాలు వంటి పౌర మౌలిక వసతులు కీలకంగామారనున్నాయి. రహదారి నిర్మాణం పూర్తయినంత మాత్రాన ఒక ప్రాంతం ప్రీమియం మార్కెట్‌గా మారదు. మౌలిక వసతులు, పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా రవాణా, వాణిజ్య సౌకర్యాలు సమాంతరంగా అభివృద్ధి చెందితేనే దీర్ఘకాలికంగా ఆస్తుల విలువలు, అద్దెలపై స్థిరమైన ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

**2030 నాటికి కొత్త ప్రీమియం కారిడార్‌గా?**

ప్రస్తుత అభివృద్ధి ధోరణులు కొనసాగితే మణికొండ--పుప్పాలగూడ--అవతార్ సర్కిల్ ప్రాంతం వచ్చే దశాబ్దంలో హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రీమియం నివాస, వాణిజ్య కారిడార్‌లలో ఒకటిగా ఎదిగే అవకాశం ఉంది. ఒకప్పుడు నగర ప్రధాన కేంద్రాలకు కొంత దూరంగా ఉన్న ప్రశాంతమైన నివాస ప్రాంతంగా గుర్తింపు పొందిన మణికొండ, ఇప్పుడు హై-రైజ్‌లు, ఆధునిక జీవనశైలి, ఐటీ ఉద్యోగుల డిమాండ్, రిటైల్ వృద్ధి, మెరుగైన కనెక్టివిటీతో కొత్త రూపాన్ని సంతరించుకుంటోంది. 200 అడుగుల రహదారి ఈ మార్పుకు వేగం చేకూర్చే మౌలిక వసతిగా నిలిస్తే.. మణికొండ రియల్ ఎస్టేట్ కథలో మరో కీలక అధ్యాయం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే రహదారి నిర్మాణం, పూర్తి సమయం, అనుమతులు, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలపై స్పష్టత వచ్చిన తర్వాతే ఆస్తి విలువలపై తుది అంచనాలు వేయడం సముచితం. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న గణాంకాలు, అద్దె అంచనాలు, ప్రాజెక్టుల అభివృద్ధి ధోరణులు మణికొండకు భవిష్యత్తులో ఉన్న అవకాశాలనుమాత్రమేసూచిస్తున్నాయి. జ్ఞాన దేవ్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 96983969637586 202507/98858 00073

## నిర్మల్ జిల్లా లో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 నిర్మల్ :** నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక భావనతో హిందువులందరూ ఐక్యంగా సంఘటితశక్తితో ఉంటూ హిందూ సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని దీనికి యువకులు పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మెడిసేమ్మ రాజు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పట్టణ జిల్లా గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు కౌన్సిలర్లు వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి ప్రమీల రామచంద్ర నాయక్**





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురాపురం గ్రామశ శివారులో మరిపెడ నుంచి తానంచర్ల వెళ్లే రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన బైక్ ప్రమాదంలో ఎస్.కె. రంజాన్ అక్కడికక్కడే మృతి చెందారు. బైక్‌పై ప్రయాణిస్తుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సతీమణి ప్రమీల రామచంద్ర నాయక్ ప్రమాదాన్ని గమనించి వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె వెంట కేసముద్రం వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, కాంగ్రెస్ నాయకులు నల్లు శ్రీకాంత్ రెడ్డి, కొన్నె సోమయ్య ఉన్నారు. వారు కూడా మృతుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రంజాన్ మృతితో బురాపురం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## జాతీయ లోక్ అదాలత్‌లో 8,486 కేసుల పరిష్కారం రాజీ మార్గంలో కేసుల పరిష్కారం

**కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**జోగులాంబ గద్వాల పోలీస్**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 13 :** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ సమన్వయంతో వివిధ రకాల కేసులను పరిష్కరించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మొత్తం 8,486 కేసులకు పరిష్కారం లభించింది. ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు లోక్ అదాలత్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. పరిష్కరించిన కేసుల్లో 8,459 క్రిమినల్ కేసులు, 27 సివిల్ కేసులు ఉన్నాయి. వీటితో పాటు 09 సైబర్ క్రైమ్ కేసులు, 10 బ్యాంకింగ్ లిటిగేషన్ కేసులు, 02 మోటారు వాహన ప్రమాద కేసులు తదితర పెండింగ్ కేసులను కూడా ఇరువర్గాల (కక్షిదారుల) సమ్మతితో రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కేసుల ద్వారా మొత్తం రూ. 1,43,60,970/- విలువైన కేసులకు పరిష్కారం లభించింది. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారంతో సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో భాగంగా పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విశేష కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, దర్యాప్తు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే సమన్వయంతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



# జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 6,013 కేసుల పరిష్కారం.

## ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం.

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఈ నెల 12 న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం , ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందిని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 6,013 కేసులు విజయవంతంగా పరిష్కరించబడినవి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: డిడి కేసులు : 3,121 ఈ – పిట్టి కేసులు :2,208 ఐపిసి కేసులు : 672 ఎస్ ఎల్ ఎల్ కేసులు : 12 ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ,జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు, ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు.అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో కూడా ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# ప్రజలకు వ8నాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన నామాజీ

## నవరాత్రి ఉత్స వాలను ఆనందంగా జరుపుకోవాలి.



**నారాయణపేట సెప్టెంబర్ 13:**గణేష్ నవరాత్రి ఉత్స వాల సందర్భంగ రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగూరావు నామాజీ హార్దిక శుభాకాం క్షలు తెలి పారు.వినాయ కుడు ప్రజలకు శాంతి సౌభాగ్యాలు కల్పించాలని కోరారు .గణేష్ ఉత్సవా లను భక్తిశ్ర ద్ధలతో, శాంతి యుత వాతావరణంలో ఆనందో త్సాహాలతో నిర్వహించు కోవాలని ఆయన కోరారు.గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఫోటో రైట్ అప్: 6.నాగు రావు నామాజీ

# భారతీయ సంస్కృతిని కళ్లను ప్రపంచవ్యాప్తంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం కృషి చేస్తుంది.

## హైకోర్టు న్యాయవాది ఇస్కాన్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్ రావు.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** భారతీయ సంస్కృతిని, కళలను ప్రపంచవ్యాప్తంగా. విస్తృత పర్చేందుకు భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) కృషి చేస్తుందని హైకోర్టు న్యాయవాది, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం నల్గొండ లోని ఐఎంఏ హాల్లో ఇస్కఫ్ నల్గొండ జిల్లా మహాసభలు డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ దేశాలు ఆంధ్ర రాజ్యాల దురాక్రమలను ప్రశ్నించడం ను హర్షించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సైతం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకులలో తగిన స్థానం కోరటం సహితమైనది కాదన్నారు. గత 80 సంవత్సరాలుగా ఇస్కాఫ్ దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేస్తుందన్నారు. ఇటీవల వెనుజుల అధ్యక్షులు మదురోని అక్రమంగా అమెరికా సైన్యం అరెస్టు చేసి న్యూయార్క్ జైల్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అకారణంగా అమెరికా యుద్ధం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల శాంతి అలీన ఉద్యమ బలోపేతం, పాలస్తీనా, ఇరాక్ సరిహద్దు వివాదాల వంటి వాటిపై ఇస్కాఫ్ పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు కారింగు బిక్షమయ్య, కరీం, కోశాధికారి అవ్వ విజయలక్ష్మి ,న్యాయవాదులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, కట్ట అనంతరెడ్డి, కస్తాల సర్పంచ్ ఎల్. సత్యం, ఐఎంఏ పట్టణ అధ్యక్షులు ఆర్ రమేష్ తదితరులు ప్రసంగించారు. అనంతరం ఇస్కాఫ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా కస్తాల సర్పంచ్ ఎల్. సత్యం, కోశాధికారిగా బి రామలింగం లతో పాటు 35 మందితో జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నాణ్యతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## సీడీ తండా బైపాస్ లో మహీ రెస్టారెంట్ & కేఫ్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** నందిగామ మండలం సీడీ తండా సమీపంలో బైపాస్ రహదారిపై భోజన ప్రియుల కోసం మరో సరికొత్త వేదిక ముస్తాబైంది. హైదరాబాద్ కు చెందిన రంజిత్ సింగ్ వ్యాపారి నూతనంగా ఏర్పాటు చేసి మహి రెస్టారెంట్ అండ్ కేఫ్ ను ఆదివారం షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కస్టమర్లకు సరసమైన ధరలో నాణ్యమైనా ఆహార పదార్థాలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్, యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు యాదగిరి, రవి నాయక్, బండి కృష్ణ, కటిక రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో 17 ఏళ్ల విద్యార్థి మృతి




**గండిపేట్, సెప్టెంబర్ 13 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ న్యూ పోలీస్ వద్ద రోడ్డు ప్రమాదంలో 17 ఏళ్ల విద్యార్థి మృతి చెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు... ఈ 12న తన స్నేహితుడు పుట్టినరోజు వేడుకకు ఇంటికి వెళ్ళాడు, ఆదివారం తెల్లవారి జామున నియో పోలీస్ జంక్షన్ వద్ద నుండి కోకోపేట్ లోని లేక్ పాయింట్ వైపు వెళుతుండగా న్యూ పాయింట్స్ సమీపంలో కారు రోడ్డు ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హాజిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుండ్రాతి విష్ణు గౌడ్

## మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేత...

## మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు సదుల రామప్ప,మాజీ డిప్యూటీ సర్పంచు సింగారం సుదర్శన్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు...





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఫారుక్ నగర్ మండలం లోని హాజపల్లి గ్రామంలో గ్రామ కమిటీ లను మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. హాజిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుండ్రాతి విష్ణు గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ కమిటీలు ఎవరు బలవంతం మీద కాకుండా, స్వయాన ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మాజీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్ణయించిన వ్యక్తిని మాత్రమే ఎన్నుకోవడం జరిగిందనీ ఆయన అన్నారు.పార్టీకి పని చేసుకుంటూ పోతే పదవులు వాటంతట అవే వస్తాయని, మరియు పార్టీ బలోపేతమే మన యొక్క ప్రధాన ధ్యేయమని, అందరినీ కలుపుకుంటూ విభేదాలకు పోకుండా పార్టీని ముందుండి నడపాలని గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ్రాతి విష్ణు గౌడ్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ముదిరాజ్, సదుల ఆంజనేయులు, కమ్మదనం నవీన్, ఎన్. పుల్లారెడ్డి, బుడ్డ నర్సింహ, భరత్ రెడ్డి, భరత్, రఘునాథ్, రామకృష్ణ, జి.యాదయ్య, కె. యాదయ్య, లక్ష్మయ్య, బాబా, మున్నా, జె.రాజు, శ్రీదర్ రెడ్డి, జంగయ్య, మల్లేష్, నరేష్, ఎ.అఖిల్ గౌడ్, డి.యాదగిరి, జె. సురేష్ గౌడ్, జి. శ్రీను, ఇ. రాజు, యస్. పెంటయ్య, కే. నవీన్, జి. విష్ణు, ఎస్. ఉపేందర్, సురేందర్ గౌడ్, ఈ. అంజయ్య, ఏ. బుచ్చయ్య, ఎస్. యాదయ్య, కారకొండ రాజు, సదుల గోపాల్, ఎస్. మల్లేష్, ఎస్ హరికృష్ణ గౌడ్, సురం నవీన్ కుమార్, ఎర్ర శ్యామ్ కుమార్, సదుల నారాయణ, సురం నిరంజన్ గౌడ్, ఈ. చెన్నయ్య, ఎస్. జగన్, ఎస్. స్వామి, శంకర్, ఎస్.వెంకటేష్, ఎం. శంకర్, ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు.

## యువత సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి.

## విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి..

## రిటైర్డ్ అడిషనల్ ఎస్పి రవికుమార్,వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు.






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** యువత సెల్‌ఫోన్ వ్యసనానికి దూరంగా ఉంటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని,అదేవిధంగా క్రీడల వలన శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి హనుమంత్ రెడ్డి లు సూచించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక సింగరేణి సంస్థ తిలక్ స్టేడియంలో జరిగిన11వ బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ప్రస్తుత కాలంలో యువతలో మత్తు పదార్థాల వినియోగం,సెల్‌ఫోన్లపై అధికంగా ఆధారపడుతుండడం సమాజానికి ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు.గంటల తరబడి సెల్‌ఫోన్లకు పరిమితమవడం వల్ల శారీరక శ్రమ తగ్గడంతో పాటు ఏకాగ్రత,ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.అదేవిధంగా రిటైర్డ్ సిఐడి అడిషనల్ ఎస్పి పులియాల రవికుమార్ మాట్లాడుతు ముఖ్యంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు కుటుంబం,విద్యాసంస్థలు,పోలీస్ శాఖ,క్రీడా సంఘాలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుండే క్రీడలతో పాటు చదువు పట్ల కూడా మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు.చివరి రోజు జరిగిన పోటీలలో మంచిర్యాల జిల్లా జట్టు నిజామాబాదు జట్టుపై 3-1తేడాతో ప్రథమ స్థానంలో నిలువగా,నిజామాబాద్ జట్టు 2వ స్థానంలో,జగిత్యాల 3వ స్థానాలు సాదించాయి.ఈ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులుగా జిల్లా డివైఎస్ఓ హనుమంత్ రెడ్డి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ వంశీకృష్ణ,సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఇండియా ఉపాధ్యక్షులు శోభన్ బాబు,సాఫ్ట్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు బి వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శి నాగిరెడ్డి,జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,పిఈటిలు కిన్నెర పద్మ,నిట్టూరి సంతోష్ కుమార్,యాదగిరి,బలరాం,బండి రవి,రాజ్ మహ్మద్,వై బలరాం,సీనియర్ క్రీడాకారులు జిశాన్,సాజన్,వెంకటేష్,కమల్,డానియల్,అంజని ప్రసాద్,నిఖిల్,శ్రీకర్,ప్రభాస్,శ్రీహర్ష,బూర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.







# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం

## కొండా సురేఖ-మురళి దంపతులు...వెల్లడి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13 (లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమని మాజీమంత్రి కొండా సురేఖ, కొండా మురళి దంపతులు ప్రకటించారు. ఆదివారం వరంగల్ నగరంలోని ఎం కె నాయుడు కన్వెన్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తలు... అభిమానులతో సమావేశమయ్యారు. ఈ భేటీ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. తాము ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీ నుంచి మీనాక్షి నటరాజన్ మాజీ మంత్రి కొండా సురేఖకు ఫోన్ చేసిన సంఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. అనంతరం కొండ దంపతులు వరంగల్ నగరంలో నిర్వహిస్తున్న సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ పై చర్చిస్తున్నారు. సమావేశం అనంతరం వారు తమ కార్యాచరణను పూర్తిగా వెల్లడించే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు మాజీ కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మాల,మాదిగ ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...




**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13 (లోకల్ గైడ్ న్యూస్) :** మాల, మాదిగ ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. దళితులను అవమానించే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పేర్కొన్నారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం మాల,మాదిగ ఉపకులాలన్నీ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను తీవ్రంగా ఖండించారు. దళితులు వెళ్లిన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేసిన నీచపు సంస్కృతిపై మండిపడ్డారు. గత పది ఏళ్లలో దళితులను అనేక సందర్భాల్లో అవమానించిన బిఆర్ఎస్ పార్టీకి దళితుల సత్తా చూపించాలని అన్నారు.దళితుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దళితుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.దళితులను అవమానించే ఏ చర్యనూ సహించబోమని, ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీ తీరును ఎండగడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ప్రముఖ శిశువైద్యుడు డా. మల్లాది శ్రీరామ్ రెడ్డి

## సన్మానించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13 (లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ శిశువైద్యులు డా. మల్లాది శ్రీరామ్ రెడ్డి, ఐదు రాష్ట్రాల నుంచి ఎంపికై ఎమినెంట్ పీడియాట్రిషన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం రోజున ఆయనను ఘనంగా సత్కరించారు.చిన్నారులకు విశిష్ట వైద్య సేవలు అందిస్తూ, వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన డా. మల్లాది శ్రీరామ్ రెడ్డి ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. ఐదు రాష్ట్రాల నుంచి ఎంపికై జీవిత సాఫల్య పురస్కారం అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు.

# విఘ్నాలను తొలగించే గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిద్దాం

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** వినాయక చవితి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ అని, ఏ శుభకార్యమైనా వినాయకుడి పూజతో ప్రారంభించడం హిందూ సంప్రదాయమని వివేకానంద విద్యాసంస్థలు, సత్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వివేకానంద విద్యాసంస్థలు, సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గత 15 సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. స్థానికంగా తయారయ్యే మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించాలని కోరారు. హిందూ పండుగలు కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి విఘ్నాలను తొలగించుకుందామని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడకట్టు విజయకుమార్, మల్చలం మురళి, ప్యాట అశోక్, సాయి, శ్రీనివాసాచారి, ఋషికేష్, అభిలాష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో విషాదంలో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి.

## అండగా ఉంటానని ఆయా కుటుంబాలకు బరోసా.



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** నేదునూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ప్రముఖ రియల్టర్ బాణాల రాంరెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన భార్య, పిల్లలు కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.జైత్వారం గ్రామంలో:ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు జయమ్మ తండ్రి రామచంద్రయ్య కుటుంబాన్ని సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. తిమ్మాయిపల్లి గ్రామంలో:టీవల గుండెపోటుతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కాకి పరమేష్ భార్య పిల్లలు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. అనంతరం ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని, పరమేష్ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యత అని బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## ట్రాన్స్‌జెండర్ల రాజకీయ సాధికారతకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు సన్మానం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 :** ఉట్నూర్: ట్రాన్స్‌జెండర్ల రాజకీయ సాధికారతకు సంబంధించిన బిల్లుకు ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో మద్దతుగా మాట్లాడిన ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారిని ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు సన్మానించారు. శనివారం ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారిని కలిసి సన్మానించిన ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు, తమ రాజకీయ సాధికారతకు సంబంధించిన అంశంపై అసెంబ్లీలో మద్దతుగా మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు రాజకీయ ప్రాతినిధ్యం, సమాన అవకాశాలు కల్పించేందుకు తీసుకొస్తున్న చర్యలకు మద్దతుగా ఎమ్మెల్యే గారు మాట్లాడటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తమ హక్కులు, సమస్యలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజాప్రతినిధులు అండగా నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు కల్పించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అని అన్నారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులు, రాజకీయ సాధికారతకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు కొంత వరకు ఆర్థిక బరోసా.

మాన్సన్‌పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేసిన సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు కొంత వరకు ఆర్థిక బరోసా కల్పిస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మన్సన్‌పల్లి గ్రామానికి చెందిన గుంటి ఏదమ్మా, ఇటమోని భాగ్యలక్ష్మి లకు ప్రభుత్వం ద్వారా మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఆదివారం నియోజకవర్గం పర్యటనలో భాగంగా మన్సాన్ పల్లి లబ్దిదారులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అవసరమైన సందర్భాల్లో వారికి అండగా నిలుస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్నానని తెలిపారు. తమ కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకుని వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా సహకరించిన సబితా ఇంద్రారెడ్డి కి బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఉప సర్పంచ్ ఎం.రాఘువేందర్ రెడ్డి, వార్డు నంబర్ పబ్బ ఆంజనేయులు గౌడ్, జానారెడ్డి, సీతారాం నాయక్, పబ్బ అశోక్ గౌడ్, ఇట్టమోని గణేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

గ్రామ గ్రామాన ఉత్సవాలు జరుపుకోవాలి

ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్




**నిర్మల్ : లోకల్ గైడ్ :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. ఆదివారం భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాతనిజాం పాలన నుండి విముక్తి లభించిందని,, ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహించకపోవడం సరియైనది కాదన్నారు. సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాల్లో ఉత్సవాలు నిర్వహించాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ విమోచనం పట్ల చిత్త శుద్ధిలేదన్నారు. 17వ తేదీన బిజెపి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన జాతీయ జెండాలు ఎగరవేస్తామన్నారు. మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గం మెప్పుకోసం అధికారికంగా చేపట్టకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రెడ్డి, సీనియర్ నాయకులు సాంప్లీ రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి తదితరులున్నారు.

## TRSలోకి నాగోబా ఆలయ ప్రధాన పూజారి

పలువురు సర్పంచులు, ముఖ్య నాయకులతో కలిసి పార్టీలో చేరిక..

అక్టోబర్ లో ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ...



**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, సెప్టెంబర్ 13 (లోకల్ గైడ్):** అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ లోని ఆదివాసుల దేవుడు నాగోబా దేవాలయ ప్రధాన పూజారి మేస్రం ఆనంద రావు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఆదివారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో పలువురు సర్పంచులు, ముఖ్య నాయకులతో కలిసి పార్టీలో చేరారు. వారిని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుంట్ల కవిత నాగోబా భక్తురాలు.. ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్లిన ప్రతిసారి నాగోబా ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ అమ్మవారి ఆశీస్సులు తమపై సంపూర్ణంగా ఉన్నాయని కవిత విశ్వసిస్తారు. ఆలయ ప్రధాన పూజారి, మేస్రం వంశీయుల పెద్ద అయిన మేస్రం ఆనందరావు చేరికతో తమ బలం రెట్టింపు అయ్యిందనే భావనలో ఉన్నారు. మేస్రం ఆనందరావుతో పాటు గిన్నెర గ్రామ సర్పంచ్ మేస్రం భీమ్ రావు, ముత్నూర్ సర్పంచ్ రిట్టె విఠల్, ఆసోద గ్రామ సర్పంచ్ నగేశ్, మన్నూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కాట్లె మనోహర్, సీనియర్ నాయకులు మేస్రం దయాకర్, తొడసం సాగర్, మేస్రం జంగురావు, కోట్నక్ లక్ష్మణ్, సాయిగౌడ్, కోట్నక్ కృష్ణా తదితరులు టీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, పార్టీ సీనియర్ నాయకులు లోకిని రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ లో ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ..

అక్టోబర్ నెలలో ఇంద్రవెల్లి కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించేలా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత వ్యూహ రచన చేస్తున్నారు. నిజామాబాద్ లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నారు. అక్టోబర్ లో ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల పరిధిలోని పార్టీ క్యాడర్ లో జోష్ నింపే ప్రయత్నాల్లో కవిత ఉన్నారు. కొడంగల్ బహిరంగ సభ అనంతరం ఇంద్రవెల్లి సభ నిర్వహించే తేదీని ప్రకటించనున్నారు. ఈ సభ ద్వారా ఆదివాసీలు, ముఖ్యంగా గోండులు, బంజారాలను పెద్ద సంఖ్యలో పార్టీలో చేర్చుకునేలా ప్రణాళికలు రచిస్తున్నారు

## ప్రకృతి అందాలను చూడటానికి తో భారీగా తరలి వచ్చిన పర్యాటకులు..



**వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ నయాగరాగా పేరొందిన బొగత జలపాతం ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో జలపాతాన్ని చూసేందుకు భారీ సంఖ్యలోవివిధ ప్రాంతాలనుండి పర్యాటకులు తరలివచ్చారు. జాలువారుతున్న జలపాతం అందాలను తిలకిస్తూ, సెల్ ఫోన్లలో సెల్ఫీలు దిగుతూ, జలపాతం కింద ఉన్న నీటి కొలనులో స్నానాలు చేస్తూ పర్యాటకులు సంబరపడ్డారు రెండు రోజులుగా కూరుస్తున్న వర్షం వలన ఎగువనుండి భారీగా నిరుచేయడం తో పర్యాటకులను కనువిందు చేసింది.



## వేయి రోజుల్లో సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ ముందుకే

డి సి సి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి




**నారాయణపేట సెప్టెంబర్ 13:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రె స్ ప్రజాపాలన ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకుందని, ఈ కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చి న హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తు న్నామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట సీవీఆర్ భవన్‌లో ఆదివారం నిర్వ హించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడు తూరైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా కింద సుమారు రూ.36 వేల కోట్లు, సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందించామని తెలిపారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామ ని, వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయిం చామనిచెప్పారు.నారాయణపేట--మక్తల్--కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సుమారు రూ.4,800 కోట్లతో చర్యలు చేపట్టామ ని, దీనివల్ల లక్ష హెక్టా రాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయే వారికి ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహా రం అందిస్తున్నామని తెలి పారు.కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసింద ని, ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తున్నా మని చెప్పారు. కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ కొనసా గుతోందని, ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఆర్టీసీకి ప్రభుత్వం సుమా రు రూ.11 వేల కోట్లను అందించిందన్నారు. మహి ళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని స్వయం ఉపాధి దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు.యువతకు 72 వేల కుపైగా ఉద్యోగ నియామ కాలు చేపట్టామని, మెగా డీఎస్సీ ద్వారా సుమారు 10 వేల మంది ఉపాధ్యా యులను నియమించా మని చెప్పారు. మరో 10 వేల ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ కొనసాగుతోం దన్నారు.ఆరోగ్యశ్రీ పరిమి తిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచా మని, రూ.2,700 కోట్లతో 2,000 పడకల కొత్త ఉస్మా నియా ఆసుపత్రి నిర్మాణా నికి చర్యలు చేపట్టామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద రోగులకు పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.తెలంగాణలో 53 అంశాలతో సమగ్ర కుల, సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించి సామాజిక న్యాయానికి బాటలు వేశామని ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యారంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందు కు డైట్ ఛార్జీలు పెంచామని చెప్పారు. నారాయణపేట జిల్లాలో రహదారులు,వైద్య సదుపాయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేస్తా మని, ప్రజల సహకారంతో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చి దిద్దుతామని ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, అధికార ప్రతినిధి సంతోష్, జిల్లా కోశాధికారి మనోహర్ ప్రసాద్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులుఎండి. గౌస్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్, పళ్ళ అనిల్, యూసుఫ్ తాజ్, శ్యామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:7.సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు వెంకన్నను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం గ్రామం తల్లపూసపల్లి లో ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు వెంకన్నను కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ఆదివారం పరామర్శించారు.. ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న విషయం స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న సమ్మిగౌడ్, వెంటనే ఆయన నివాసానికి వెళ్లాడు. వెంకన్న ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని, ఆరోగ్యంతో తిరిగి జనంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటి కొమురయ్య, ఉపాధ్యక్షులు బండారు సత్తయ్య, కార్యదర్శి శీలం యాకన్నా, రాచర్ల రాములు, పేటేరు వెంకన్న, బోయిని ఉప్పలయ్య, కాలేరు రామ్మూర్తి, కొనతం శ్రీనివాస్, బండి అశోక్, దొంతరాబోయిన రమేష్, మంద కొమరయ్య, బత్తుల రమేష్, భారతల రవి,కండ నాగన్న, కండే నాగేష్, గౌండ్ల కళ్యాణ్, అల్లాడి వెంకన్న, సోమరాపు హైదర్, నాగుల వెంకన్న, రాచర్ల నిరంజన్, గొండ్యాల శ్రీనివాస్, గొడిశాల చిరంజీవి, బత్తుల వీరన్న, తీగల దశరథం, ఉమయ్య, నరేటి మల్లేష్, వల్లాల రాజేందర్, శ్రావణ్, కందుకూరి రాంబాబు, కోమీరా ప్రశాంత్, బూరుగడ్డ యాకన్న, రాచర్ల ప్రభాకర్, కాలేరు అవినాష్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.





**నిర్మల్ : లోకల్ గైడ్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తెలిపారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు .

గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు."వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలి.ప్రజలందరి జీవితాల్లో ఎదురయ్యే విఘ్నాలు తొలగి, చేపట్టిన ప్రతి కార్యం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నానని అని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.వినాయక మండపాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వినాయక చవితి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

## లోవోల్టేజీ సమస్యకు చెక్.. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**మిడ్జిల్ సెప్టెంబర్ 13(లోకల్ గైడ్ ):** పెద్దగుండ్ల తండాలో విద్యుత్ శాఖ చొరవ.. సర్పంచ్, ఉపసర్పంచ్ విజ్ఞప్తికి స్పందన మిడ్జిల్: మండలంలోని పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో కొంతకాలంగా నెలకొన్న లోవోల్టేజీ సమస్యకు విద్యుత్ శాఖ అధికారులు పరిష్కారం చూపారు. తండాలో విద్యుత్ వినియోగం పెరగడంతో తరచూ లోవోల్టేజీ సమస్య తలెత్తుతుండటంతో ఇళ్లలో విద్యుత్ ఉపకరణాలు సక్రమంగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా వోల్టేజీ తగ్గిపోవడంతో విద్యార్థులు, గృహిణులు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్‌లు వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తండా ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిశీలించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తండాలో మరో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ లోడ్ విభజన జరిగి లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో తండాలో విద్యుత్ సరఫరా మెరుగుపడనుంది. గ్రామ ప్రజల సమస్యను గుర్తించి వెంటనే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్‌లకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్పందించి తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌తో ఇకపై లోవోల్టేజీ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ తండావాసులు ఆనందం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా మద్ది లేశ్వరి మాత జాతర ఉత్సవాలు



**నారాయణపేట సెప్టెంబర్ 13 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మద్దిలేశ్వరి కాలనీలో వెలిసిన ఉభయ మద్దిలేశ్వరి మాత జాతర ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. అంతకుముందు శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచమృతభిషేకం, పుష్పభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్త మార్కండే య స్వామి ఆలయం నుండి అమ్మవారి ఉత్సవమూర్తితో పల్లకి సేవ చేపడుతూ అమ్మవారి నామస్మరణ భజనల మధ్య పల్లకి సేవ అమ్మవా రి దేవాలయం వరకు చేపట్టారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు చేపట్టి, మహా అన్న ప్రసా దం కుంభం నైవేద్యం నివేదన చేశారు. మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్య క్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ క్యాతన్ రఘునాథ్, కార్య దర్శి తిలక్, కోశాధికారి నరసింహులు, ఉపాధ్య క్షులు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కర్లీ దేవి వరప్ర సాద్ భక్తులు, భజన మండలి సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

ఫోటో రైట్ అప్:8.అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలి

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని అనుగ్రహంతో జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకాంక్షించారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని కోరారు.నేడు సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పేటలో 74వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 13:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం 74వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. లయన్ సత్యనారాయణ దూత్ కూరుతు రాధిక జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్చేశారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:1.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# 17 సెప్టెంబర్ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్



**సెప్టెంబర్ 13:** సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండు రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారతదే శానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం లభిస్తే, హైద రాబాద్ సంస్థానానికి సెప్టెం బర్ 17, 1948న విముక్తి లభించిందన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రజలు, రైతు లు, యువత, మహిళలు స్వేచ్ఛ కోసం అనేక త్యాగా లు చేశారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలక మైన రోజని, హైద రాబాద్ సంస్థానం భారత యూని యన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని తెలం గాణ విమోచన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అమర వీరుల త్యాగాలను భావిత రాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నా రు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించ దం సరికాదని అన్నారు. అమరవీ ఎరులకు తగిన గౌరవం కల్పించాలని కాంగ్రె స్ ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికం గా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించే వరకు బీజేపీ తన పోరా టాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ విమోచనం కోసం పోరాడిన వీరుల త్యాగాలను నేటి తరం ఎప్పటికీ మర్చిపోకూ డదన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను ప్రతి గ్రామానికి, ప్రతి విద్యార్థికి చేరేలా కార్య క్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరా టంలో పాల్గొన్న వీరుల చరి త్రను పాఠ్యాంశాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా భావిత రాలకు తెలియజేయాలని అన్నా రు.తెలంగాణ విమో చన పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవి స్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నా రు. సెప్టెంబర్ 17ను తెలం గాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.

ఫోటో రైట్ అప్: 2.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి

# పేదలకు వైద్య భరోసా.. ఆపన్నులకు అండగా ప్రజా ప్రభుత్వం

### 229 మంది లబ్ధిదారుల కు సి ఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**నారాయణపేట సెప్టెంబర్ 13 :** మక్తల్ పట్టణంలోని మంత్రి వాకిటి శ్రీహరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం 229 మంది లబ్ధిదారులకు 88 లక్షల 97 వేల 890 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబా లకు ఆర్థిక సహాయం అందించేందుకు సీఎంఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అంద జేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడు తూ.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహా యం అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.ప్రజలకు అవ సరమైన సంక్షేమ పథకా లను సమర్థవంతంగా అందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకా లను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలిపా రు.

ఫోటో రైట్ అప్:5.చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీహరి

# రోడ్డు అలైన్మెంట్ ను 2023గెజిట్ ప్రకారంగా మార్చాలి..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** హాజీపూర్,లక్షెటిపేట మండలాలకు సంబంధించిన వందలాది మంది రైతులు తమ భూములన్ని హైవే రోడ్డు నిర్మాణంలో పోతున్నాయని,ఇప్పటికే తాము ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులమని,తమ బతుకులు ఆగం అవుతున్నాయని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు ఆదివారం మొరపెట్టుకున్నారు.కొంతమంది రాజకీయ దళారుల స్వార్థ ప్రయోజనాలతో అలైన్మెంట్ మారిందని,వారి కుట్రలను చేదించి,సన్న కారు రైతులకు అండగా నిలిచి రోడ్డు అలైన్మెంట్ ని మార్చాలని వేడుకున్నారు.స్పందించిన ఎమ్మెల్యే రైతులకు అండగా ఉంటానని,రాజకీయ దళారుల కుట్రలకు బలికాకుండా అందరు ఐకమత్యంగా ఉంటే ఖచ్చితంగా రోడ్డు అలైన్మెంట్ మారుతుందని,అందుకోసం తన ప్రాణం ఉన్నంతవరకు ఈ రోడ్డు నిర్మాణం 2024 అలైన్మెంట్ ప్రకారంగా గ్రీన్ ఫీల్డ్ రహదారి వేయనివ్వనని రైతులకు హామీ ఇచ్చారు.గ్రామసభలు నిర్వహించకుండా రోడ్డు ఎక్కడినుండి ఎటు పోతుందని సమాచారం తెలపకుండా,అమాయక రైతుల జీవితాలతో మీరు ఆటలాడుతున్నారని వెంటనే నోటీసులు ఇచ్చే కార్యక్రమాన్ని నిలిపివేయాలని అధికారులను హెచ్చరించారు.ఈ సందర్భంగా రైతు జేఏసీ నాయకులు లగిసెట్టి రాజమౌళి,బాధిత రైతులు మాట్లాడుతు ఎమ్మెల్యే హామీతో తమకు ధైర్యం వచ్చిందని,ఇప్పటికైనా గతంలో మోసం చేసిన రాజకీయ నాయకులు తిరిగి రాజకీయ కుట్రలు చేసి తమ జీవితాలతో ఆడుకోవద్దని డిమాండ్ చేశారు.

# ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** నిజాం నిరంకుశ పాలన,దొరల జమీందారుల దోపిడీ దౌర్జన్యాలకు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీలు ప్రజల్లో కలిగించిన చైతన్యంతో ప్రజలు తిరుగుబాటు జరిపారని నాయకులు దాగం మల్లేష్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 70వ వార్షికోత్సవ సెప్టెంబర్ 11నుండి17వరకు వారోత్సవాల సందర్భంగా సిపిఐ మంచిర్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జాతాలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఎగురవేయగా,భగత్ సింగ్ విగ్రహానికి జాత నాయకులు మేకల దాస్,రేగుంట చంద్రశేఖర్,నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్,సీనియర్ నాయకులు చిప్ప నరసయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు విసునూరి దొర దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటంలో గుండాలకు తుపాకి గుళ్ళకు బలి అయి దొడ్డి కొమురయ్య తొలి అమరుడు అయ్యాడని,ఆదిలాబాద్ జిల్లా నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దాది శంకర్రావు రామకృష్ణ శాస్త్రి కష్టాల రామకృష్ణ బాసెట్టి గంగారం పోతుగంటి పోశెట్టి జె కుమారస్వామి నిజాం నిరంకుశ పాలనకు దొరల జమీందారుల దోపిడీ దౌర్జన్యాలకు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఉద్యమాల్లో పాల్గొన్నారని వారిని స్మరించుకున్నారు.ఆనాటి పోరాటాలు నిజాం నిరంకుశ పాలనకు దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని చరిత్ర చెబుతున్న పచ్చి నిజం,కానీ కొన్ని మతోన్మాద పార్టీలు హిందు,ముస్లింలకు వ్యతిరేకంగా సాగిన పోరాటమని అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని,ప్రజలందరు వాస్తవ చరిత్రను తెలుసు కోవాలని కోరారు.మహారాష్ట్ర,కర్ణాటకలో సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా అధికారికంగా జరుపుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అక్కపెల్లి బాపు,లక్ష్మీనారాయణ,గుండా చంద్రమాణిక్యం,మేకల రాజేశం,రత్నం రాజం,వనం సత్యనారాయణ,దాసరి తిరుపతి గౌడ్,బియ్యాల ఉపేందర్,స్వామి దాస్,కామెర దుర్గయ్య,బండారి శంకర్,ఉప్పుల శంకర్,మహేందర్ రెడ్డి,తిరుపతి,రమణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి-సురేఖ

### పదవి అనేది కేవలం అలంకారం మాత్రమే. పదవి లేకపోయినా ప్రజల్లోనే ఉంటాం మాజీ మంత్రి కొండా సురేఖ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** ఆదివారం రోజున వరంగల్ లోని ఎం కె నాయుడు హోటల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ కొండా దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కొండా దంపతుల లక్ష్యమని తెలిపారు. పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ కృతజ్ఞత అనేది మా రక్తం మా కుటుంబంలో ఉంది అని కొండా మురళి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 24 మంది కార్పొరేటర్లు గెలిపిస్తానని తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి టికెట్ దక్కుతుందని ఈ





సందర్భంగా తెలిపారు. మమ్మల్ని నమ్ముకుని చాలామంది నాయకులు ఉన్నారని కొండా మురళి మాటంటే మాటేనని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు పోతామని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలే కొండా దంపతుల బలమని కాంగ్రెస్ పార్టీలోనే కొండా దంపతులు కొనసాగుతారని మరోసారి కొండా మురళి స్పష్టం చేశారు.నా శరీరంలో ఇంకా నాలుగు బుల్లెట్స్ ఉన్నాయి.మీ ఆశీస్సులు నన్ను బ్రతికిస్తున్నాయని తెలిపారు."మాజీ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ" కాంగ్రెస్ పార్టీని విడిపోయేది లేదని విలువలకు కట్టుబడి కొండా దంపతులు రాజకీయాలు చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. గత పది రోజులుగా కొండా దంపతులను నమ్ముకున్న కార్యకర్తలు మనోవేదనకు గురైయ్యారనితెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాకు ఇచ్చిన పదవికి ఎక్కడ మచ్చ తీసుకుని రాలేదని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాసేవలోనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి పదవి పోయినందుకు బాధ లేదని కానీ అకారణంగా తొలగించారనే వేదన మాత్రం ఉందన్నారు పదవి అనేది కేవలం ఒక అలంకారం మాత్రమే పదవి లేకపోయినా ప్రజల్లోనే ఉంటాం మళ్లీ మంచి రోజులు వస్తాయని మాజీమంత్రి సురేఖ తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో అవకాశవాదం ఎక్కువైందని ఉదయం ఒక పార్టీలో ఉండి సాయంత్రానికి మరో పార్టీలోకి మారే సంస్కృతి పెరిగిందని విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి కోసం మంత్రి పదవికి రాజీనామా చేశానని ఆ తర్వాత కొంతమంది గుంట నక్కల వాళ్ళ కాంగ్రెస్ పార్టీ టికెట్ రాలేక పోతే కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారు. నాడు అధికారంలో ఉన్న మంత్రిని ఓడించి గెలిచాం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో నాకు మళ్ళీ మంత్రి బాధ్యతలు వచ్చాయని తెలిపారు. కొండా దంపతులు విలువలకు కట్టుబడి రాజకీయాలు చేస్తారని కొండా దంపతుల మీద మాట్లాడే నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మాజీ మంత్రి సురేఖ అన్నారు. పార్టీ అధిష్టానం నుండి ఫోన్స్ వస్తున్నాయని పార్టీని వీడమని అధిష్టానానికి చెప్పామని వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తామని సురేఖ మాట్లాడారు . త్వరలోనే కొండా మురళి కి చైర్మన్ పదవి వరిస్తుందని వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 24 మంది కార్పొరేటర్ లను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని మాజీ మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితులకు అండగా ఉంటాం...

### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.
### కష్టం వచ్చిందంటే ఆదుకుంటున్న ఎమ్మెల్యే...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన లగిశెట్టి శ్రీనివాస్ కుమార్తె లగిశెట్టి స్పందన ఎంఎస్ చదువుకునేందుకు అమెరికాలోని చికాగోకు వెళ్లింది.గత మే నెల 31న స్పందన చికాగోలోని మెట్రో స్టేషన్‌లో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లింది,చికాగోలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు సమస్య తెలియజేయగానే ఆయన వెంటనే స్పందించారు.ఆమె తల్లిదండ్రులు కుమార్తెను చూసేందుకు అమెరికా వెళ్లేందుకు అవసరమైన పాస్‌పోర్ట్,వీసా మంజూరు విషయంలో సిఎంఓ అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో జూలై 2న ఆమె తల్లిదండ్రులను అమెరికాకు పంపించడమే కాకుండా విమాన టికెట్లు,ఇతర ఖర్చుల కోసం 3లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ



కుటుంబానికి అండగా నిలిచారు.ఎమ్మెల్యే సహకారంతో అమెరికా వెళ్లి తమ కుమార్తె స్పందనను చూసి అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చిన స్పందన తల్లిదండ్రులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా



నిలిచి,ఆపన్నహస్తం అందించిన ఎమ్మెల్యే మానవత్వాన్ని నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి హరిజన మత్స్య శాఖ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షులు మొదంపల్లి లింగయ్య,ఉపాధ్యక్షులు కుశనపల్లి రాజం,ప్రధాన కార్యదర్శి కుశనపల్లి నర్సయ్య,డైరెక్టర్లు రాజయ్య,రాజలింగు లు మర్యాదపూర్వకంగా కలిశారు.14వ డివిజన్ పాత మంచిర్యాలలో అతి పురాతనమైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ రామాలయం,శివాలయం,భక్త ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో దాదాపు 30లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.అనంతరం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే భక్తులకు పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఎన్ హెచ్ 63 గ్రీన్ ఫీల్డ్ హైవే భూములు కోల్పోతున్న రైతులందరు కలిసి తమ భూములు తీసుకోవద్దని ఇంతకుముందు ఎల్లంపల్లి ప్రాజెక్టులో సర్వం కోల్పోయామని ఇప్పుడు కూడా గ్రీన్ ఫీల్డ్ ఎన్ హెచ్ 63కింద తమకున్న కొద్దిపాటి భూమి తీసుకుంటే తమ బ్రతుకులు ఆగమయితాయని లక్షెట్టిపేట్,హాజీపూర్ మండలాలకు చెందిన150మంది రైతులు ఎమ్మెల్యేను కలిసారు.స్పందించిన ఎమ్మెల్యే ఎన్ హెచ్ 63 గ్రీన్ ఫీల్డ్ లో రైతుల భూములు కోల్పోనివ్వనని రైతులకు అండగా ఉంటానని మాట ఇచ్చి రైతులకు భరోసా ఇచ్చారు.రైతుల ముందే సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి రైతులను ఇబ్బంది పెట్టొద్దని నోటీసులు ఆపివేయాలని ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,కార్పొరేటర్ ఎంబడి కుమారస్వామి,టీపీసీసీ సభ్యులు నస్పూర్ పట్టణ ఇంఛార్జి నూకల రమేష్,నాయకులు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా ప్రజలకు ఎస్పి వినీత్ వినాయకచవితి శుభాకాం క్షలు

### గణేష్ నవరాత్రి ఉత్స వాలను ఆనందంగా జరుపుకోవాలి.
### డి జే లకు అనుమతి లేదు, నిబంధనలు ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు.

**నారాయణపేట సెప్టెంబర్ 13 :** గణేష్ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా నారా యణపేట జిల్లా ప్రజలంద రికీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హార్దిక శుభాకాంక్షలు తెలి పారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఆనందో త్సాహాలతో నిర్వహించు కోవాలని ఆయన ఒక ప్రక టనలో కోరారు.గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు. మండ పాలను ఏర్పాటు చేసే సమ యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవడంతో పాటు, స్థల యజమానుల అను మతి తీసుకోవాలని, విద్యు త్ వైర్లు,కనెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫైర్ సేఫ్టీ చర్యలు తప్పని సరిగా పాటించాలని తెలి పారు.గణేష్ విగ్రహ ప్రతిష్ఠా పనకు పోలీస్ పోర్టర్ లో నమోదు చేసుకొని ఇన్ఫర్మే షన్ ఇవ్వాలని శోభాయా త్రలు, నిమజ్జన కార్యక్రమా లకు ముందుగానే పోలీసు ల అనుమతి తీసుకోవాల ని, నిమజ్జన మార్గాన్ని పోలీసులకు తెలియజేయా లని అందుకు పోలీసు శాఖ ప్రతిష్ట బందోబస్తు ఏర్పా టు చేయడం జరుగుతుం దని తెలిపారు. సౌండ్ సిస్టమ్‌ను ప్రభుత్వం నిర్దేశిం చిన పరిమితుల్లోనే విని యోగించాలని,డి జేలకు ఎలాంటి అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మహిళలు, భక్తుల భద్రత దృష్ట్యా మండపాల వద్ద సి సి టి వి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసు లతో సమన్వయం చేసుకో వాలని, ప్రతి గణేష్ మండ పం వద్ద విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. పోలీ సు అధికారులు మండపా లను తనిఖీ చేసినప్పుడు పాయింట్ పుస్తకంలో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారని తెలిపా రు.అనుమానాస్పదంగా




కనిపించే బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు లేదా ఇతర వస్తు వులు ఎక్కడైనా కనిపిస్తే వాటిని ఎట్టి పరిస్థితు ల్లోనూ తాకకుండా వెంటనే సమీప పోలీసులకు సమా చారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని, ఏదైనా అను మానాస్పద సమాచారం ఉంటే ముందుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అన్ని మతాల ప్రజలతో సఖ్యతగా, పరస్ప ర గౌరవంతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వినియో గించాలని జిల్లా ఎస్పీవిజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందం తో జరుపుకొని నారాయణ పేట జిల్లాను శాంతి, సామ రస్యాలకు ఆదర్శంగా నిల బెట్టుదాం. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిం చాలి అని ఎస్పీ కోరారు.

ఫోటో రైట్ అప్:3.ఎస్పి వినీత్

# మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించాలి

### పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వారికి పూర్తి సహకారం
### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13(లోకల్ గైడ్ న్యూస్) : మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో శివకుమార్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న మట్టి గణపతి విగ్రహాల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో శివకుమార్ అనే వ్యక్తి చెరువు మట్టితో సహజంగా, పర్యావరణహితంగా తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాల స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానం, వాటి ప్రత్యేకతలను పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టి గణపతి కి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. గతపన్నెండుసంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు శివ కుమార్ కలెక్టర్ కు వివరించారు. మట్టి విగ్రహాలను చాలా ఆకర్షణీయంగా తయారు చేశారని కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి, ప్రకృతి వనరులను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు.చెరువు మట్టితో సహజంగా తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండ ఉంటుందన్నారు. మట్టి విగ్రహాల నిమజ్జనం సులువుగా జరుగుతుందని, నిమజ్జనం అనంతరం లభించే మట్టిని చెట్లకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టించడంపట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని అన్నారు.మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వారికి జిల్లా యంత్రాంగం పరంగా పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకుందామన్నారు. పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా ప్రజలను కలెక్టర్ కోరారు.

# లేత మనసుకు రీల్స్ షాక్

**ఆన్‌లైన్ షార్ట్స్, రీల్స్‌కు దాసోహమవుతున్న పిల్లలు**
**ఒకదాని వెంట మరొకటి.. గంటలకొద్దీ వీక్షణం**
**రకరకాల కంటెంట్లు.. భావోద్వేగ హెచ్చుతగ్గులు**
**నిద్ర, ఆరోగ్యం, చదువుపై తీవ్ర ప్రభావం**
**వెల్లడిస్తున్న అంతర్జాతీయ అధ్యయనాలు**



షార్ట్స్, రీల్స్.. కంటెంట్ ఏదైనా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తున్న వీడియోల వీక్షణం ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి వ్యసనంలా దాపురించింది. మాట్లాడటాన్ని మినహాయిస్తే ఒకప్పుడు ఖాళీ సమయాల్లో కొద్దిసేపు వెలిగే మొబైల్ 'తెర'.. ఇప్పుడు గంటలకొద్దీ కాంతిని వెదజల్లుతోంది. ఒకదాని వెంట మరొకటిగా ప్రత్యక్షమయ్యే వీడియోలను విడిచి పెట్టకుండా చూసేస్తున్నారు. అయితే పిల్లలు సైతం ఈ వ్యసనం బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. స్మార్ట్ ఫోన్లలో అందుబాటులో ఉండే యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర యాప్‌లలో అప్‌లోడ్ అవుతున్న ఈ తక్కువ నిడివి వీడియోలు చూడటం నిత్యకృత్యంగా మారింది. డ్యాన్సులు, పాటలు, హాస్యం, నేరాలు, ప్రాంక్ (ప్రాక్టికల్ జోక్స్)..ఇలా అంశం ఏదైనా కోట్లాది షార్ట్ వీడియోలు సోషల్ మీడియాను ముంచెత్తుతున్నాయి. వంటలు చేయడం, పర్యాటక ప్రదేశాలు, ప్రపంచ దేశాలను చుట్టేయడం..వీటన్నిటినీ అప్‌లోడ్ చేసేది కొందరైతే, అవన్నీ చూస్తూ మొబైల్ స్క్రీన్ ముందు ఎంత సమయం గడుపుతున్నదీ తెలియనంతగా జనం లీనమై పోతున్నారు. వీటిల్లో చాలా వీడియోలు పిల్లలకు పనికొచ్చేవి కాదు..వారిని ఉద్దేశించి చేసినవీ కాదు. అయినప్పటికీ కోట్లాది మంది పిల్లలు వీటికి అలవాటుపడ్డారు. భారీ వరదలా ముంచెత్తే కంటెంట్ ప్రవాహం వీరి నిద్రకు అంతరాయం కలిగిస్తోంది. అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. చదువులపై ప్రభావం చూపిస్తోంది. స్మార్ట్‌ఫోన్ యూజర్లు ప్రతిరోజూ ప్రపంచవ్యాప్తంగా 40 వేల కోట్ల యూట్యూబ్ షార్ట్స్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వీక్షిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి.

నియంత్రణ కోల్పోయి..

సాధారణంగా 15ఉ90 సెకన్ల వ్యవధితో ఉండే ఈ చిన్న వీడియోలు మెదడు ఎప్పటికప్పుడు కొత్తదనం కోరుకునేలా రూపొందాయి. స్వైప్ చేసిన ప్రతిసారీ కొత్త వీడియో దర్శనమిస్తుంది. ఇంకేముంది.. స్క్రీన్‌తోనే తెల్లవారుతోంది.. అదే స్క్రీన్‌తో నిద్రలోకి జారుకుంటున్నారు. లక్ష మంది పాలుపంచుకున్న 71 అధ్యయనాలను విశ్లేస్తే.. పెద్ద ఎత్తున షార్ట్ వీడియోల వీక్షణంతో స్వీయ నియంత్రణ, పని, చదువుపై శ్రద్ధ తగ్గిందని తేలింది. ముఖ్యంగా నిద్రపై తీవ్ర ప్రభావం పడుతోంది.

నిద్రకు దూరం..

షార్ట్ వీడియోలు చూసే వారు సరిపడా నిద్రకు దూరమవుతున్నారు. చాలామంది పిల్లలు నిద్రకు ఉపక్రమించే ముందు మొబైల్స్‌లో విహరిస్తున్నారు. వేగవంతమైన కంటెంట్‌లో ఉండే భావోద్వేగ హెచ్చు తగ్గులు మెదడుకు ప్రశాంతత లేకుండా చేస్తాయి. నిద్రపోవడం కష్టమవుతుంది. మరో అధ్యయనం ప్రకారం అధికంగా షార్ట్ వీడియోల వీక్షణంతో కొంతమంది టీనేజర్లు పేలవమైన నిద్ర, బిడియం, ఆందోళనకు గురి అవుతున్నట్టు వెల్లడైంది.

హెచ్చరిక లేకుండానే ప్రత్యక్షం

స్వీయ నియంత్రణ విషయంలో చిన్నపిల్లల్లో తక్కువ పరిణతి ఉంటుంది. పైగా చాలావరకు సున్నిత మనసు?కలు. దీంతో త్వరితగతిన భావోద్వేగానికి గురవుతున్నారు. పిల్లలు ఎప్పుడూ చూడకూడని కంటెంట్ సైతం దర్శనమీయడం ప్రమాదానికి కారణం అవుతోంది. పిల్లల ప్రమేయం లేకుండానే వీడియోలు ఒకదాని తర్వాత ఒకటి ఆటోప్లే అవుతుంటాయి. హింసాత్మక, హానికరమైన చాలెంజ్‌లు, లైంగిక కంటెంట్ సైతం తెరపై ప్రత్యక్షమవుతుంటుంది. గంటల నిడివిగల వీడియోలు, సంప్రదాయ సోషల్ మీడియా పోస్ట్‌లకు భిన్నంగా షార్ట్ వీడియోలు ఎటువంటి హెచ్చరిక ప్రదర్శించవు. దీంతో భావోద్వేగ పరంగా సిద్ధం కావడానికి ఎలాంటి అవకాశమూ ఉండదు.

భావోద్వేగాలను ఎదుర్కోవడానికి..

కంటెంట్, సౌండ్‌లో ఆకస్మిక మార్పు, భావోద్వేగపరమైన హెచ్చుతగ్గులు అభివృద్ధి చెందుతున్న మెదడులకు ఇబ్బంది కలిగిస్తుంది. అందరు పిల్లలపై ప్రతికూల మానసిక ప్రభావం చూపనప్పటికీ.. ఆందోళన, శ్రద్ధ వహించడంలో ఇబ్బందులు, భావోద్వేగ అస్థిరత ఉన్నవారు మానసిక స్థితిలో మార్పులకు ఎక్కువగా గురవుతారు. అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) ఉన్నవారు ప్రధానంగా వేగవంతమైన కంటెంట్ వైపు ఆకర్షితులవుతారు. బెదిరింపులకు గురైన వారు, ఒత్తిడి, కుటుంబ అస్థిరత, పేలవమైన నిద్రతో బాధపడుతున్న పిల్లలు కష్టమైన భావోద్వేగాలను ఎదుర్కోవడానికి రాత్రి సమయంలో షార్ట్ వీడియోలను చూస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

నైపుణ్యాలు బలహీనం..

సంబంధాల నిర్మాణం, విసుగును తట్టుకోవడం, అసౌకర్య భావాలను ఎదుర్కోవడం బాల్యంలో నేర్చుకుంటారు. అలాంటిది ఎక్కువగా శీఘ్ర వినోదానికి అలవాటు పడిపోయినప్పుడు.. పిల్లలు కలలు కనడం, ఆటలు, కుటుంబంతో ముచ్చటించడం లేదా వారి సొంత ఆలోచనల్లో విహరించడం వంటి అవకాశాలను కోల్పోతారు. బడి నుంచి ఇంటికి వచి?చన తర్వాత ఖాళీ సమయంలో లేత మనసులు తమను తాము ఉల్లాసపర్చుకోవడం, అంతర్గత దృష్టిని పెంపొందించు కోవడం వంటివి చేయాలి. అది కరువైతే నైపుణ్యాలు బలహీన పడతాయని నిపుణులు చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

### తల్లిదండ్రులు ఏం చేయాలి..

నిద్ర, ఆఫ్‌లైన్ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలి. ఆరు బయట క్రీడలు, పఠనం, అభిరుచులను ప్రోత్సహించాలి. కంటెంట్, ఆన్‌లైన్ అనుభవాల గురించి పిల్లలతో చర్చించి అవగాహన కల్పించాలి. డిజిటల్ ప్రయోజనాలు, స్క్రీన్ వీక్షణ ప్రభావాల గురించి వివరించాలి.

# కర్మ యోగం... కర్తవ్య పాలన



భారతీయ జీవన దర్శనం ప్రకారం ఈ జగత్తంతా దైవమయం. మనం చేసే ప్రతి కర్మను ఆ పరమాత్మకు అర్పించే 'నైవేద్యం'గా భావించాలి. ఉపనిషత్తులు బోధించిన సూత్రం ప్రకారం, కర్మలను చేస్తూనే వాటి ఫలితాలకు అంటకుండా ఉండటమే జీవన ముక్తి. అహంకారాన్ని వీడి, 'నేను కర్తను కాదు, కేవలం ఒక నిమిత్త మాత్రుడను' అనే భావనతో పని చేసినప్పుడు ఆ కర్మకు పుణ్యపాపాలు అంటవు. ఆర్ష ధర్మం ప్రతిపాదించిన అదుతే జీవన వేదాంతం కర్మయోగం. లోకంలో జన్మించిన ప్రతి మానవుడు కర్మ చేయక తప్పదు. అయితే, ఆ కర్మను బంధనంగా మార్చుకోవాలా లేక మోక్ష మార్గంగా మలచుకోవాలా అన్నదే ఇక్కడి అసలైన ప్రశ్న. భగవద్గీతలో క ృష? పరమాత్మ అందించిన 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే దివ్య శ్లోకం మానవాళికి ఒక శాశ్వత దిక్సూచి. పని చేయడంపైనే నీకు అధికారం ఉంది గానీ, ఫలితంపై లేదని చెప్పడం వెనుక లోతైన మనస్తత్వ శాస్త్రం దాగి ఉంది. ఫలితంపై అతిగా ఆశ పెంచుకున్నప్పుడు మనిషిలో ఆందోళన, భయం, అసహనం ప్రవేశిస్తాయి. అదేపనిని దైవ కార్యంగా భావించి చేసినప్పుడు ఆ కర్మ 'యోగం'గా మారుతుంది. ఇది కేవలం సిద్ధాంతం కాదు, నిత్య జీవితంలో అనుసరించదగిన పరమ సత్యం. కర్మయోగం అంటే పలాయనవాదం కాదు, అది సంపూర?మైన క్రియాశీలత. ఒక శిల్పి విగ్రహాన్ని చెక్కుతున్నప్పుడు కేవలం ఆ ప్రతిమ ఎంత ధరకు అమ్ముడవుతుందనే ఆలోచనతో ఉంటే, ఆ శిల్పంలో జీవం ఉట్టిపడదు. అదే శిల్పి తన నైపుణ్యాన్ని పరమాత్మకు అర్పిస్తున్నాననే భావనతో చెక్కితే, ఆ పనిలో ఒక అలౌకికానందం వెల్లివిరుస్తుంది. అలాగే ఒక వైద్యుడు కేవలం ధనం కోసమే చికిత్స చేస్తే అది వ్యాపారం అవుతుంది. అదే వైద్యుడు రోగిలో దైవాన్ని చూస్తూ, తన విజ్ఞానాన్ని ప్రాణదానానికి అంకితం చేస్తే అది పవిత్ర యజ్ఞమవుతుంది. ఫలితం భగవంతుడి నిర?యమని నమ్మి, తన శక్తినంతా చికిత్సపైనే కేంద్రీకరించినప్పుడు ఆ వైద్యుడికి మానసిక ఒత్తిడి ఉండదు. ఈ నిష్కామ బుద్ధి మనిషిని నిరంతరం ఉన్నత స్థితిలో నిలబెడుతుంది. అగ్ని తన ధర్మాన్ని తాను నిర్వర్తించినట్లు, మనిషి తన స్వధర్మాన్ని నిష్కామంగా ఆచరించాలి. ఈ మార్గంలో అత్యంత ముఖ్యమైనది 'ఫలత్యాగం'. అంటే ఫలితాన్ని వదిలేయడం కాదు, ఫలితం వల్ల కలిగే హర్ష విచారాలకు అతీతంగా ఉండటం. విజయం వస్తే పొంగిపోకుండా, అపజయం ఎదురైతే కుంగిపోకుండా ఉండే స్థితి కర్మయోగికి మాత్రమే సాధ్యం. యోగశాస్త్రం బోధించిన ఈ నిష్కామ కర్మ సిద్ధాంతం వ్యక్తిని కర్తవ్యోన్ముఖుడిని చేస్తుంది. చేసే పనిలో దైవత్వాన్ని వెతుక్కున్నప్పుడు ఒత్తిడి మాయమై శాంతి ప్రవహిస్తుంది. ప్రతి క్షణం మన కర్మను ఒక ఆరాధనగా మలుచుకుంటే, ఈ ప్రపంచమే ఒక వైకుంఠమవుతుంది. స్వార్థపు చీకటిని తొలగించి, సేవా భావం అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఈశ్వరార్పణమస్తు! నిప్పు నిప్పును కాల్చదు గానీ, దానిపై పడిన వస్తువును కాలుస్తుంది. అలాగే, అహంకారంతో చేసే కర్మలు బంధాలను స ృష్టిస్తే, నిరహంకారంతో చేసే కర్మలు మనసును నిర్మలం చేస్తాయి. సూర్యుడు ప్రతిరోజూ లోకానికి వెలుగును ఇస్తాడు, తనే వెలుగునిస్తున్నాననే అహంకారం ఆయనకు ఉండదు. అటువంటి నిస్వార్థ గుణమే మనల్ని మహోన్నతులుగా తీర్చిదిద్దుతుంది. నిత్య జీవిత సవాళ్లను సాకులు చెప్పకుండా ఎదుర్కోవడం, బాధ్యతలను భారం కాకుండా గౌరవంగా భావించడం కర్మయోగపు అంతరార్థం. ఈ జ్ఞానమే మనల్ని నిరంతరం కర్మపథంలో నడిపిస్తూ, అంతిమంగా ఆత్మానందానికి చేరువ చేస్తుంది.

# ప్రశాంత జీవన సూత్రం



సముద్ర తీరాన నిలబడినప్పుడు ఒక్కొక్కరి స్పందన ఒక్కోలా ఉంటుంది. ఒకరు అలల హోరును చూసి భయపడితే, మరొకరు పాదా లను తడిపే అలల స్పర్శతో పరవశిస్తారు, ఇంకొకరు నీటిపై తేలే రంగురాళ్లను ఏరుకుంటారు. కొందరు విలువైన రత్నాల కోసం లోతుకు వెళ్తారు. తీరాన స్థిరంగా నిలబడి, దేనితోనూ అంటుకోకుండా సముద్ర గమనాన్ని గమనించేవాడే నిజమైన 'ద్రష్ట'. మన ఆలోచనల నుండి మనం విడివడి, వాటిని కేవలం ఒక సాక్షిగా గమనించినప్పుడు, ఆ ఉద్వేగాల తీవ్రత క్రమంగా క్షణించి మనసు ప్రశాంత నిర్మల సాగరమవుతుంది. నదిలో కొట్టుకుపోయేవాడు ప్రవాహ వేగాన్ని కొలవలేడు, తీరాన నిలబడేవాడే దాని లోతును గ్రహించగలడు. జీవితంలో సంభవించే పరిణామాలు కూడా అలల వంటివేబీ అవి మనల్ని తాకవచ్చు గానీ ముంచేయకూడదు. ఈ నిరంతర జాగరూకతే మనల్ని నిలబెడుతుంది. నిశ్చలత్వమే నిత్య సత్యమని గ్రహించినప్పుడే మానవుడు పరిపూర్ణుడు కాగలడు. విశ్వజనీన ధర్మం కేవలం పూజాది క్రతువుల సముచ్చయం కాదుబీ అది అనంతమైన చైతన్య రహస్యాల నిధి. ముండకోపనిషత్తు ఉద్ఘాటించిన 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా...' అనే దివ్య మంత్రం మానవ మనస్తత్వానికి ఒక అద్భుత భాష్యం. ఒకే వృక్షంపై నివసించే రెండు పక్షులలో ఒకటి భౌతిక ఫలాలను భుజిస్తూ సుఖదుఃఖాలకు లోనవుతుంటే, రెండవది కేవలం 'సాక్ష'గా వీక్షిస్తూ ఆనందమయంగా ఉంటుంది. లోకంలోని ద్వంద్వాలను అనుభవించేది ఒక పక్ష అయితే, ఆ అనుభవాన్ని నిర్లిప్తతతో గమనించేది మరో పక్ష. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, ఒత్తిడి కోరల్లో చిక్కుకున్న ఆధునిక మానవుడికి ఈ సాక్షభావమే అత్యంత ఆవశ్యకమైన సంజీవని. ఆ దివ్య దృష్టిలోనే జగత్తు అసలైన పరమార్థం నిబిడీకృతమై ఉంది. ఈ నిరంతర ఎరుక కలిగిననాడు మనిషి సామాన్య జీవి నుండి దైవత్వపు అంచులకు చేరుకుంటాడు. జ్ఞానాగ్నితో అజ్ఞానాన్ని దహించి, ఆత్మజ్ఞాన సౌరభాన్ని పొందడమే ఆర్ష సంస్కృతి మనకు బోధించే పరమ రహస్యం. మానవ జన్మ ధన్యమవ్వడానికి ఇటువంటి తాత్విక చింతన ఎంతో అవసరం. భగవద్గీతలో కృష్ణ పరమాత్మ బోధించిన 'అసంగత్వమే' ఈ సాక్షభావం. తామరాకుపై నీటిబొట్టులా సంసారంలో ఉంటూనే, దేనికీ అంటకుండా ఉండటం ఒక దివ్య కళ. 'నేను కోపంగా ఉన్నాను' అని కాకుండా, 'నా మనసులో కోపం అనే తరంగం ఉద్భవించింది' అని గమనించడం ప్రారంభించిన క్షణమే ఆ వికారం ఆవిరైపోతుంది. ఇది పలాయనవాదం కాదుబీ పరిపూర్ణమైన అవగాహనతో కూడిన ప్రశాంత స్థితి. సుఖం వచ్చినప్పుడు అది ఒక అతిథి అని, దుఃఖం సంభవించినప్పుడు అది ఒక తాత్కాలిక మేఘమని భావించాలి. వైదిక విజ్ఞానం మనకు అందించిన ఈ అమోఘమైన దృక్పథం, వ్యక్తిని సమర్థుడిగా, సమాజాన్ని సలక్షణంగా తీర్చిదిద్దుతుంది. ఎక్కడైతే ద్వేషం ఉండదో, ఎక్కడైతే మమకారపు సంకెళ్లు ఉండవో, అక్కడ నిరతిశయమైన శాంతి విరాజిల్లుతుంది. సాక్షభావంతో జీవించడం నేర్చుకుంటే, ప్రతి రోజూ ఒక ఉత్సవమే, ప్రతి క్షణం ఒక పరమపదమే.

చీకటిని నిందించడం కంటే చిన్న దీపాన్ని వెలిగించడం మేలు అన్నట్లు, కల్లోల ప్రపంచంలో మనశ్శాంతి అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఆ పరమాత్మ స్వరూపం! లోకాః సమస్తాః సుఖినో భవంతు! మేఘాలు వస్తుంటాయి, పోతుంటాయిబీ ఆకాశం మాత్రం ఎప్పుడూ నిర్మలంగానే ఉంటుంది. మన ఆత్మ ఆ ఆకాశం వంటి నిర్లిప్త స్థితి. ఇటువంటి మానసిక సంస్కారం అలవడినప్పుడు మనిషి ఏ పరిస్థితిలోనూ చెక్కుచెదరని ధైర్యంతో, ప్రశాంతతతో వ్యవహరించగలడు. అంతిమంగా, మన జీవిత నాటకంలో మనం కేవలం పాత్రధారులమే కాదు, ఆ నాటకాన్ని తిలకించే ప్రేక్షకులం కూడా అని గుర్తించడమే పరమ సత్యం. ఈ జ్ఞానమే మనల్ని బంధవిముక్తులను చేసి మోక్షమార్గాన నడిపిస్తుంది. నిష్కామ కర్మ ద్వారానే సిద్ధి కలుగుతుందని పెద్దల మాట.

# తిరగలి చూడాలి!

## ఆధ్యాత్మికథ



ఓ ఉదయం పాండిచ్చేరి పట్టణం నుంచి కారులో ఒక జంట తిరుమల కొండకు దర్శనానికి బయలుదేరింది. వారిది పాండిచ్చేరి స్వంత పట్టణమైనా, ప్రస్తుతం వారు అమెరికాలో నివసిస్తూ ఉన్నారు. దారి మధ్యలో తిరువళ్ళూరు వద్ద కారు పంక్చర్ అయ్యింది. కారును రోడ్డు పక్కన ఆపి టైరు మార్చుకోవడానికి అవస్థలు పడుతూ ఉన్నారు. అదే దారిలో తిరువళ్ళూరు నుంచి తిరుమలకు మరో జంట వెళ్తూ ఉన్నారు. ఆ తిరువళ్ళూరు జంట, పాండిచ్చేరి జంటను చూసి కారు ఆపింది. సమస్య తెలుసుకుని టైరు మార్చడంలో సహాయం చేయసాగారు. మాటల్లో రెండు జంటలూ దేవుని దర్శనానికి తిరుమలకు వెళ్తున్నట్లు తెలుసుకుని సంతోషపడ్డారు. పాండిచ్చేరి జంట కొంచెం ఒత్తిడితో ఉన్నట్లు గుర్తించింది తిరువళ్ళూరు జంట. దర్శనానికి ఇంకా చాలా సమయం ఉంది కదా, ఎందుకు ఆదుర్దా పడుతున్నారని అడిగింది."మేము దారిలో ఉన్న నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలి. అక్కడ శ్రీ పద్మావతీ శ్రీనివాసుల దర్శనం చేసుకుని తిరగలి చూసి ఆపైన కొండకు రావాలి" అని సమాధానమిచ్చింది పాండిచ్చేరి జంట. "అవునా... నారాయణవనం అనేది స్వామివారికి కళ్యాణం జరిగిన ప్రదేశమని తెలుసు. కానీ తిరగలి గురించి తెలియదు. అక్కడి తిరగలి అంత విశేషమైనదా?" అని ఎదురు ప్రశ్న వేశారు. "ఎంతో విశేషమున్న తిరగలి అది. తప్పకుండా చూసి తీరాలి. గుడిలోని పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన ఉంటుంది. స్వామివారి పరిణయోత్సవ వేడుకల్లో నలుగుపిండి, వడియాల పిండి, పసుపును విసరిన తిరగలి అది. వేల సంవత్సరాలైనా అది చెక్కు చెదరలేదు. మనవారు దాన్ని భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు" అని వివరించారు. "అయ్యో... మేము ఇంత దగ్గర ఉండి కూడా ఇన్నాళ్ళూ చూడలేకపోయామే. మీరు అమెరికానుంచి వచ్చి దాన్ని చూస్తున్నారు" అని ఆశ్చర్యపోయారు. ఇంతలో టైరును మార్చే పని పూర్తయ్యింది. అందరూ కలిసి నారాయణవనం వెళ్ళారు. ఏడుకొండలస్వామి ఎరుకలసాని వేషంలో ఆ పుర వీధుల్లోనే తిరిగినాడని తెలుసుకుని పులకరించిపోయారు. ఆకాశరాజు పుత్రిక పద్మావతిగా అవతరించిన శ్రీ మహాలక్ష్మని శ్రీనివాసుడు వివాహమాడిన పుణ్యక్షత్రాన్ని కనులారా చూశారు. అమ్మవారు విహారం చేసే విమాన ప్రదక్షణ మార్గంలో పసుపు కుంకుమలు పెట్టి ఉన్న తిరగలి కనిపించింది. అంత పెద్ద తిరగలిని తామెప్పుడూ చూడలేదని ఆశ్చర్యపోతూ ముక్కుమీద వేలు వేసుకున్నారు. తిరగలిని భక్తిభావంతో తాకిన ఆ నలుగురూ పరవశించిపోయారు. తిరగలిని చూస్తూ ఎంతో బలవంతులైతే కానీ దాన్ని తిప్పలేరని అనుకున్నారు. అప్పట్లో మనుషులు అంత బలంగా ఉండేవారు కాబట్టి అది సాధ్యమయిందని తిరగలికి దణ్ణం పెట్టుకుని తిరుమల ప్రయాణం కొనసాగించారు.

# డాక్టరమ్మలు తగ్గిపోతున్నారు!

**ఎంబీబీఎస్‌లో పెరిగిన విద్యార్థినులు**
**వృత్తిలో చేరాక మానేస్తున్న వైద్యులు**
**అనుకూలంగా లేని పరిస్థితులే కారణం**
**భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి దెబ్బే!**
**'బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్' నివేదిక**



డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతున్నాయి. మెడలో స్టెతస్కోప్ ధరించి, డాక్టరమ్మ చిరునవ్వుతో కనిపిస్తే చాలు.. జబ్బు సగం నయం అయినట్లే ఉంటుంది. కానీ ఇప్పుడా డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతుండటం దురదృష్టకరమే కాదు, దేశ ఆరోగ్య వ్యవస్థకే నష్టం. ఇండియాలో ఎంబీబీఎస్ చదివే మహిళల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ప్రాక్టీస్ చేసే సమయానికి మహిళా పట్టభద్రులుబీ ఉద్యోగంలో చేరి కొంత కాలం పని చేసిన తర్వాత మహిళా డాక్టర్లు వైద్య వృత్తిని వదిలిపెట్టేస్తున్నారట. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బి.సి.జి.)ఉ దస్రా అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక 'అడ్వాన్సింగ్ విమెన్ ఇన్ లీడర్‌షిప్ ఇన్ హెల్త్ కేర్'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అనుకూలంగా లేని పరిస్థితులే అందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది.

తీవ్రమైన ఒత్తిడి

పురుష డాక్టర్ల కంటే మహిళా డాక్టర్లు ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. నివేదిక ప్రకారం, సుమారు 87 శాతం మంది మహిళా డాక్టర్లు మానసిక అలసటతో విధులను నిర్వర్తిస్తున్నారు.

ఇల్లుఉఆసుపత్రి

ఆసుపత్రిలో వారానికి 60 నుండి 80 గంటల కఠినమైన పని వేళలతో పాటు ఇంట్లో పిల్లల పెంపకం, ఇతర కుటుంబ బాధ్యతలు కూడా మహిళలే చూసుకోవాల్సి వస్తోంది. ఈ రెండు రకాల బాధ్యతలను సమన్వయం చేసుకోలేక లేడీ డాక్టర్‌లు తమకు ఇష్టమైన వైద్య రంగాన్ని వదులుకోవలసి వస్తోంది.

భద్రతా సమస్యలు

మహిళా డాక్టర్లకు పని ప్రదేశంలో భద్రత అనేది పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా చిన్న నగరాల్లో పనిచేసే వారిలో 70 శాతం కంటే ఎక్కువ మంది తాము సురక్షతంగా లేమని భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రోత్సాహ లేమి

పని వేళలు అనుకూలంగా లేకపోవడం, ప్రసూతి సెలవుల తర్వాత తిరిగి చేరడానికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటివి మహిళా వైద్యులను వెనక్కి లాగుతున్నాయి. అలాగే, వైద్య వృత్తిలో ఉన్నత పదవుల్లో మహిళలు తక్కువగా ఉండటం వల్ల మహిళా వైద్యుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.

ప్రభావం

మహిళా డాక్టర్లు వృత్తిని వదిలితే భవిష్యత్తులో గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో డాక్టర్ల కొరత ఏర్పడుతుంది. ఇది దేశ ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

పరిష్కారం

పని ప్రదేశంలో మహిళా డాక్టర్ల భద్రతను పెంచటం పని వేళల్లో వెసులుబాటును కల్పించటం సమానమైన పనికి సమాన వేతనం పదోన్నతుల్లో సమానత్వం

గణాంకాలు.. ముఖ్యమైన అంశాలు

వృత్తిలో లేనివారు

పురుషుల్లో కేవలం 5ఉ10 శాతం మంది మాత్రమే ఖాళీగా ఉండగా, మహిళా పట్టభద్రుల్లో 30 శాతం మంది వైద్య వృత్తిలో కొనసాగటం లేదు.

స్పెషలైజేషన్‌లో వ్యత్యాసం

సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలలోని మొత్తం నిపుణుల్లో మహిళల వాటా 10 శాతం కంటే తక్కువే.

ప్రవేశాలలో కొరత

దేశ వ్యాప్తంగా ఇంకా 7ఉ8 లక్షల మంది వైద్య నిపుణుల అవసరం ఉన్నప్పటికీ, సుమారు 60ఉ70 వేల మంది మహిళా నిపుణులు వైద్య వృత్తిలోకి ప్రవేశించటం లేదు.

నర్సుల్లో మహిళలే అధికం

దేశంలోని ఆసుపత్రుల్లో ఉన్న నర్సుల్లో సుమారు 70ఉ85 శాతం మహిళలే. కానీ, డాక్టర్లలో సీనియర్ లీడర్‌షిప్ విభాగాల్లో మాత్రం మహిళల సంఖ్య 20 శాతానికే పరిమితమైంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# వైరల్ ట్రెండ్‌లో ప్రియాంక.. తన 'చిక్' మూమెంట్స్ ఇవేనట!



ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న 'క్రైండా చిక్' ట్రెండ్‌లో చేరిన ప్రియాంక

తనకు స్టైలిష్‌గా అనిపించే పలు విషయాలను పంచుకున్న గ్లోబల్ బ్యూటీ

30 ఏళ్లలో మళ్లీ మొదలుపెట్టడం, మెట్ గాలాలో భర్తను కలవడం 'చిక్' అని వెల్లడి

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు సరసన 'వారణాసి' చిత్రంలో నటిస్తున్న ప్రియాంక



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉంటారు. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న 'క్రైండా చిక్' ట్రెండ్‌లో భాగమయ్యారు. శనివారం తన అధికారిక ఖాతాలో కొన్ని ఫొటోలను షేర్ చేస్తూ, తన జీవితంలో ఏయే అంశాలు తనకు స్టైలిష్‌గా, ప్రత్యేకంగా అనిపిస్తాయో వివరించారు. "30 ఏళ్ల వయసులో జీవితాన్ని మళ్లీ కొత్తగా ప్రారంభించడం, ఎలాంటి ప్రణాళిక లేకుండానే ఖండాలు దాటి వెళ్లడం, ఎదుటివారు మనల్ని తక్కువగా అంచనా వేయడం" వంటివి తనకు 'చిక్' అనిపిస్తాయని ప్రియాంక పేర్కొన్నారు. వీటితో పాటు "మెట్ గాలాలో నా భర్తను కలవడం, ఎటువంటి వివరణ ఇవ్వకుండా నిర్మొహమాటంగా 'నో' చెప్పగలగడం, ఇస్రో మెయిలింగ్ లిస్ట్‌లో ఉండటం" వంటి ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. "ఈ ట్రెండ్‌ను ద్వేషించడం కూడా ఒక రకమైన చిక్" అంటూ ఈ పోస్ట్‌కు సరదాగా క్యాప్షన్ జతచేశారు. స్వీయ ప్రేమను, ఆత్మవిశ్వాసాన్ని చాటిచెప్పడమే ఈ ట్రెండ్ ప్రధాన ఉద్దేశం. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరిన్ని విశేషాలను తెలియజేస్తూ.. "నా బాలీవుడ్ హీరోను పెళ్లి చేసుకోవడం, నా ప్రాణ స్నేహితురాలి బిడ్డతో నా బిడ్డ బెస్ట్ ఫ్రెండ్ అవ్వడం, ఒక చిన్నారికి సురక్షితమైన ప్రపంచాన్ని అందించడం" కూడా చిక్ మూమెంట్స్ అని తెలిపారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రియాంక చోప్రా త్వరలో ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆమె మహేశ్ బాబు సరసన 'మందాకిని' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్న ఈ చిత్రం.. 'శాంభవి' అనే గ్రహశకలం నుండి వారణాసి నగరాన్ని కాపాడటం అనే కథాంశంతో భారీ యాక్షన్-అడ్వెంచర్‌గా తెరకెక్కనుంది. ఈ చిత్రం 2027 ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# మంచి కథలతో రండి.. అవకాశమిస్తాం...



## కొత్త దర్శకులకు అక్కినేని నాగార్జున బంపర్ ఆఫర్



స్టూడియో అంటే కేవలం డబ్బులు సంపాదించడం మాత్రమే కాదన్న నాగార్జున

సినీ రంగానికి తిరిగి సేవ చేయాలనేది తన అభిమతమని వెల్లడి

మంచి కథ ఉన్నవారు నేరుగా అన్నపూర్ణ స్టూడియోను సంప్రదించవచ్చన్న నాగార్జున

మంచి కథలతో వచ్చే కొత్తవారికి అవకాశాలు ఇచ్చి సినిమాలు నిర్మించేందుకు తమ అన్నపూర్ణ స్టూడియోస్ సిద్ధంగా ఉందంటూ టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున అదిరిపోయే ప్రకటన చేశారు. 'పళ్ళ బురుసు' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... మంచి కథ ఉన్నవారు ఎవరైనా సరే నేరుగా అన్నపూర్ణ స్టూడియోను సంప్రదించవచ్చని పిలుపునిచ్చారు. స్టూడియో అంటే కేవలం లీజుకు ఇచ్చి డబ్బులు సంపాదించడం మాత్రమే కాదని, తిరిగి సినీ రంగానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే కొత్త దర్శకులతో చిత్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల 'లెనిన్' సినిమాతో మంచి విజయాన్ని సాధించామని, ఇప్పుడు 'పళ్ళ బురుసు' నిర్మించి రిలీజ్ చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో 'రంభ, ఊర్వశి, మేనక'తో పాటు తన ప్రతిష్ఠాత్మక 100వ చిత్రం 'కింగ్ 100' కూడా అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై రాబోతున్నట్లు నాగార్జున వెల్లడించారు. కాగా, గోమతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్ యాద్మా ప్రధాన పాత్రల్లో ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పళ్ళ బురుసు' చిత్రం అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్త నిర్మాణంలో ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అంతరిక్షంలో ప్రసవం.. సురక్షితమేనా..?



మనుషులు విశ్వాంతరాళంలో విస్తరించాలనే ఆలోచనతో ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తున్నారు శాస్త్రవేత్తలు. అంగారకుడిపై కాలనీలు, చంద్రునిపై నివాసాల గురించి చర్చ జరుగుతోంది. అయితే, అంతరిక్షంలో మానవ మనుగడ సాగాలంటే అక్కడ పునరుత్పత్తి సాధ్యమేనా? గర్భధారణ, ప్రసవం సురక్షితంగా జరుగుతాయా? అన్న అంశంపై ఇటీవల జరిగిన పరిశోధనలు దిగ్భ్రాంతి కలిగించే విషయాలను వెల్లడించాయి.

అంతరిక్షంలో..

'రిప్రొడక్టివ్ బయోమెడిసిన్ ఆన్‌లైన్' జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో అంతరిక్షంలో ప్రసవం ఏమాత్రం సురక్షితం కాదు. భూమికి దూరంగా, అనంతవాయువుల మధ్య ఉండే వాతావరణం మానవ పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రధాన అడ్డంకులు ఏంటి..?

అంతరిక్షంలో ఉండే శక్తివంతమైన కాస్మిక్ కిరణాలు మన కణాల్లోని ఐఎన్ఏను దెబ్బతీస్తాయి. ఇది పురుషుల్లోని శుక్రకణాలను, మహిళల్లోని అండాలను బలహీనపరుస్తుంది. ఫలితంగా పిండం ఎదుగుదల ఆగిపోవడం లేదా జన్యుపరమైన లోపాలు తలెత్తే ప్రమాదం ఉంది.

సూక్ష్మ గురుత్వాకర్షణ ..

భూమిపై ఉండే గురుత్వాకర్షణ శక్తి పిండం అభివృద్ధికి, గర్భాశయంలో శిశువు స్థితికి ఎంతో కీలకం. శూన్యంలో పిండం ఎదుగుదల ఎలా ఉంటుందనే దానిపై జంతువులపై జరిపిన ప్రయోగాలు మిశ్రమ ఫలితాలను ఇచ్చాయి. ఒత్తిడి - రిథమ్.. అంతరిక్ష ప్రయాణాల్లో కలిగే మానసిక ఒత్తిడి, నిద్ర వేళల్లో మార్పులు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి.

పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం..

సుదీర్ఘకాలం అంతరిక్షంలో గడిపే వ్యోమగాముల్లో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. రేడియేషన్ ప్రభావం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ముప్పు కూడా పొంచి ఉంది. తక్కువ కాలం ప్రయాణించే వారిపై పెద్దగా ప్రభావం ఉండకపోయినప్పటికీ.. అక్కడే నివాసం ఉండాలనుకునే వారికి మాత్రం ఇది పెను సవాలే.

అంతరిక్షంలో మానవ కాలనీలు ఏర్పాటు చేయడం సాంకేతికంగా సాధ్యమే కావొచ్చు. కానీ, ఒక ప్రాణం భూమికి వెలుపల సురక్షితంగా జన్మించగలదా? అన్న ప్రశ్నకు సైన్స్ వద్ద ఇంకా పూర్తిస్థాయి సమాధానం లేదు. దీనిపై మరిన్ని లోతైన పరిశోధనలు జరగాల్సి ఉంది.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# 11 ఏళ్లకే సోషల్ మీడియా అలవాటైందా? 16 ఏళ్లకల్లా ఏం జరుగుతుందో తెలుసా?



చిన్న వయసులో సోషల్ మీడియా వాడకంపై అధ్యయనం

11-12 ఏళ్లకే అకౌంట్ తెరిచినవారిలో చదువులో స్కోర్లు తక్కువ

15-16 ఏళ్లకు గణితంలో మరింత పెరిగిన వ్యత్యాసం

ఆ తేడా ఆరు నెలల విద్యకు సమానమని అంచనా

పదేపదే ఫోన్ చూడటం ఏకాగ్రతను దెబ్బతీయొచ్చని హెచ్చరిక

అకౌంట్ తెరవడం ఆలస్యం చేయడం మంచిదని పరిశోధకుల సూచన

చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. క్షణాల్లో ప్రపంచం పిల్లల ముందుకొచ్చేస్తోంది. రీల్స్.. చాటింగ్.. నోటిఫికేషన్లు.. లైక్‌లు.. ఇలా సోషల్ మీడియా వారి రోజువారీ జీవితంలో భాగమైపోయింది. అయితే పిల్లలను సోషల్ మీడియాలోకి ఎప్పుడు అనుమతించాలన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. చిన్న వయసులోనే ఈ అలవాటు మొదలైతే చదువుపై ప్రభావం పడొచ్చని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది.

11 ఏళ్లకే మొదలైతే..

ఇటలీలో ఐదు వేల మందికిపైగా విద్యార్థులపై ఈ పరిశోధన జరిగింది. 11, 12 ఏళ్లకే సోషల్ మీడియా అకౌంట్ తెరిచిన పిల్లల పరీక్ష ఫలితాలను.. 14 ఏళ్ల తర్వాత అకౌంట్ తెరిచిన వారితో పోల్చారు. 13-14 ఏళ్ల వయసులోనే గణితం, ఇటాలియన్ భాషలో వీరి స్కోర్లు తక్కువగా కనిపించాయి.

ఆరు నెలల చదువు తేడా!

15-16 ఏళ్లకు చేరేసరికి ఈ వ్యత్యాసం మరింత స్పష్టమైంది. ముఖ్యంగా గణితంలో తేడా పెరిగింది. ఇటాలియన్ భాషలోనూ ప్రభావం కనిపించింది. మొత్తం వ్యత్యాసం దాదాపు ఆరు నెలల పాఠశాల విద్యకు సమానంగా ఉందని పరిశోధకులు అంచనా వేశారు. అయితే సోషల్ మీడియా వాడకమే దీనికి నేరుగా కారణమని అధ్యయనం నిరూపించలేదు.

అసలు సమస్య ఇదే..

ఫోన్‌ను ఎంతసేపు వాడుతున్నారనే దానికంటే.. ఎన్నిసార్లు చెక్ చేస్తున్నారన్నది ముఖ్యమని పరిశోధకులు చెబుతున్నారు. నోటిఫికేషన్లు, మెసేజ్‌లు, లైక్‌ల కోసం పదేపదే ఫోన్ చూడటం ఏకాగ్రతను దెబ్బతీయొచ్చు. చదువుతున్న సమయంలోనూ దృష్టి సోషల్ మీడియా వైపు మళ్లుతుంది. దీంతో ఎక్కువసేపు ఒక విషయంపై దృష్టి పెట్టడం కష్టమవుతుంది.

తల్లిదండ్రులు ఇలా చేయండి

పిల్లలకు సోషల్ మీడియాను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. వీలైతే అకౌంట్ ఇవ్వడాన్ని ఆలస్యం చేయాలి. చదువు, భోజనం సమయంలో ఫోన్‌ను దూరంగా ఉంచాలి. పడకగదిలో ఫోన్‌కు చోటివ్వకపోవడం మంచిది. అవసరం లేని నోటిఫికేషన్లు ఆపేయాలి.

## ఈ లక్షణాలు కనిపిస్తే..

చదువుతున్నప్పుడు పదేపదే ఫోన్ చూడటం, రాత్రిళ్లు నిద్ర మానేసి రీల్స్ చూడటం, ఫోన్ లేకపోతే అసహనానికి గురికావడం వంటి లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలి. మార్కులు తగ్గే వరకు వేచి చూడకుండా.. ఏకాగ్రతపై ప్రభావం పడకుండా ముందుగానే అలవాట్లను నియంత్రించడం మంచిది.

# అతి వద్దు సుమీ!



అమ్మాయిలకు అందంపైనా, ఆరోగ్యంపైనా స్పృహ రోజు రోజుకీ పెరుగుతోంది. దీంతో తక్కువ సమయంలోనే బరువు తగ్గాలని కొందరు... దృఢంగా మారిపోవాలని మరికొందరు అతిగా వ్యాయామాలు చేస్తున్నారు. ఇలా చేస్తే ప్రయోజనాల సంగతి దేవుడెరుగు... దుష్ప్రభావాలు తప్పవంటున్నారు నిపుణులు. అది ఎలాంటి పరిస్థితికి దారితీస్తుందో తెలుసా?

ఒత్తిడి పెరుగుతుంది...

వ్యాయామం చేయడం వల్ల ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తాయి. అయితే, మితిమీరి వర్కవుట్స్ చేయడం వల్ల కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా ఎక్కువగా విడుదలవుతుంది. దీంతో శరీరమే కాదు... మనసూ అలసిపోతుంది. కాబట్టి తీసుకునే ఆహారాన్ని బట్టి రోజూ 45 నిమిషాల నుంచి గంట వరకూ కసరత్తులకు కేటాయించుకుంటే సరిపోతుంది.

ఎక్కువ తినేలా చేస్తుంది...

అధిక వ్యాయామం వల్ల గ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. దీంతో కసరత్తులతో కరిగించిన కెలోరీలు కంటే ఎక్కువగా ఆహారం తీసుకునేలా చేస్తాయి. దీంతో నాజూగ్గా మారాలన్న లక్ష్యం పక్కకెళ్లి... మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంది.

హార్మోన్ల హెచ్చుతగ్గులు...

మితంగా చేసే వ్యాయామం... హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. అదే విశ్రాంతి లేకుండా అతిగా చేస్తే శరీరంపై ఒత్తిడి పెరిగి అవి హెచ్చుతగ్గులకు గురవుతాయి. ముఖ్యంగా కార్టిసాల్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యి ఇతర హార్మోన్లను దెబ్బతీస్తుంది. ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ తగ్గుతాయి. నెలసరిని క్రమం తప్పిస్తాయి. భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల బారిన పడేలానూ చేస్తాయి. కాబట్టి ఆ సమయం గంట దాటకుండా ఉంటే మేలు

# అవసరంలేకున్నా యాంటీబయోటిక్స్ వాడితే ప్రాణాపాయం.. ఐఎంఏ హెచ్చరిక






చిన్నపాటి జ్వరం వచ్చినా, ఒళ్లు నొప్పులు అనిపించినా వెంటనే మెడికల్ షాప్ కి వెళ్లి యాంటీబయోటిక్స్ కొనేస్తున్నారా? అయితే మీకు ప్రాణాపాయం తప్పదు..! యాంటీబయోటిక్స్‌ను విచక్షణారహితంగా వాడటం వల్ల మానవాళికి 'యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్' అనే అదృశ్య ముప్పు పొంచి ఉందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'ఇండియన్ మెడికల్ అసోసియేషన్' సహకారంతో దేశవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఏఎంఆర్..

సాధారణంగా శరీరంలోని హానికారక బ్యాక్టీరియాను చంపడానికి యాంటీబయోటిక్స్ వాడతాం. అయితే అవసరం లేకున్నా వాడటం లేదా డాక్టర్ చెప్పిన కోర్సును మధ్యలోనే ఆపేయడం వల్ల సదరు బ్యాక్టీరియా ఆ మందులను తట్టుకునే శక్తిని పెంచుకుంటుంది. ఫలితంగా భవిష్యత్తులో ఆ మందులు శరీరంలో పని చేయవు. చివరకు చిన్నపాటి ఇన్ఫెక్షన్లు కూడా నయం కాక ప్రాణాపాయానికి దారితీస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔూ) ఇప్పటికే ెూవీ=ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది.

వినూత్న కార్యక్రమాలు..

ఈ ముప్పును అరికట్టేందుకు 12 రాష్ట్రాల్లోని ప్రతి జిల్లాలోనూ వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలు, నివాస సముదాయాల్లో వైద్యులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టి ప్రజలకు 'ఏఎంఆర్' తీవ్రతను వివరించారు. తప్పుడు మందుల వినియోగం వల్ల చికిత్స విఫలమైన కేసులను ఉదహరిస్తూ నిపుణులు ప్రజలను అప్రమత్తం చేశారు. కేవలం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే యాంటీబయోటిక్స్ వాడాలని స్పష్టం చేశారు.

ఎ ా ై ద ´ ు ్య ల ు

ఏమంటున్నారంటే..?

జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్ పనిచేయవు. కాబట్టి సొంత వైద్యం వద్దు. డాక్టర్ ఐదు రోజులు మందులు వాడాలని చెబితే, రెండు రోజుల్లో నయం అయిందని ఆపేయకూడదు. దీనివల్ల బ్యాక్టీరియా మందులను తట్టుకునేలా రూపాంతరం చెందుతుంది. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన నీరు తాగడం ద్వారా ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవచ్చు. తద్వారా యాంటీబయోటిక్స్ అవసరమే పడదు. ఈ రోజు మనం వాడుతున్న అనాలోచిత యాంటీబయోటిక్స్, రేపటి తరం చికిత్సకు మందులే లేకుండా చేస్తున్నాయి.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# ముఖ్యమంత్రి, మంత్రులు కేవలం భూములు దోగుడి పైనే దృష్టి సారించారు

తెలంగాణ ప్రభుత్వం అసమర్థతను ఆధారంగా చేసుకొని చంద్రబాబు నాయుడు నీళ్లను తరలించుకపోతున్నాడు.

సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్: తెలంగాణ ప్రభుత్వం అసమర్థతను ఆధారంగా చేసుకొని చంద్రబాబు నాయుడు నీళ్లను దోపిడీ చేస్తున్నాడని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి మంత్రులు కేవలం భూముల దోపిడి పై దృష్టి సారించారన్నారు. ఆదివారం నల్లగొండ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...

# వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి

## -భానూరు 8వ వార్డు సభ్యులు కుమ్మరి ప్రవళిక నరేందర్.



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ( లోకల్ గైడ్ ): వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని భానూరు 8వ వార్డు సభ్యులు కుమ్మరి ప్రవళిక నరేందర్ తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భానూర్ గ్రామంలో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు భానూర్, పటాన్చెరు, క్యాసారం, ఇస్నాపూర్, కంచర్లగూడెం, భానూర్ తదితర గ్రామాల యువత, వినాయక ఉత్సవాల నిర్వాహకులకు సుమారు 3 లక్షల విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ... భానూరు 8వ వార్డు సభ్యురాలు కుమ్మరి ప్రవళిక నరేందర్ ఆధ్వర్యంలో 200 ఉచిత మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ చేశారు. ...

# ఆర్య వైశ్య ఆత్మగౌరవ భవన్‌కు ఘనంగా శంకుస్థాపన

ఉప్పల్ బాగాయత్‌లో భవన్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం.. సీఎంను సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 13: ఉప్పల్ బాగాయత్‌లో ఆర్య వైశ్య ఆత్మగౌరవ భవన్ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ...

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

– గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం.

– బంట్వారం ఎస్సై విమల.



లోకల్ గైడ్/బంట్వారం : గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని బంట్వారం మండల ఎస్సై విమల సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాల నిర్వాహకులతో ఆదివారం ఆమె శాంతి సమావేశం నిర్వహించారు. ...

# నల్లబెల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సాంబయ్య ఎన్నిక..



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్13 (లోకల్ గైడ్ న్యూస్): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ...

# ఆరోగ్యమే మహాభాగ్యం.. ప్రజల ఆరోగ్యమే లక్ష్యం.

ధన్వి ల్యాబ్ ఆధ్వర్యంలో 33, 34వ డివిజన్లలో ఉచిత షుగర్, బీపీ పరీక్షలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ . : నల్గొండ పట్టణంలో ఆదివారం నాడు వెంకటేశ్వర కాలనీలో 33వ, 34వ డివిజన్ పరిధిలో ఉన్న ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ధన్వి ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ టెస్ట్ మరియు బీపీ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రజలకు అందుతున్న ఉచిత ఆరోగ్య సేవలను పరిశీలించారు. ...

# రూ.6 కోట్లతో నడకదారులు.. బూడిదలో పోసిన పన్నీరే!

పనుల్లో నాణ్యతా లోపం, కుంగిపోతున్న ఫుట్పాత్లు, షాపింగ్ మాల్స్ వద్ద ట్రాఫిక్ సమస్యలు

ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్/నిర్మల్ సెప్టెంబర్ 13 : నిర్మల్ పట్టణ ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వసతులు కల్పించడంతో పాటు నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన బృహత్తర యత్నం నేడు అధికారుల నిర్లక్ష్యం, స్థానిక నాయకుల స్వార్థం కారణంగా పూర్తిగా విఫలమైంది. ...

# నూతన నాయకులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఘన సన్మానం



ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 13 : ఉట్నూర్: ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారిని తెలంగాణ రాష్ట్ర ... నూతనంగా ఎన్నికైన ... మర్యాదపూర్వకంగా కలిశారు. ...

# అఖిలభారత పద్మశాలి మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గద్దె వెంకటరామయ్యకు సన్మానం



ఖమ్మం: లోకల్ గైడ్: ఖమ్మం పట్టణానికి చెందిన గద్దె వెంకటరామయ్య కు హైదరాబాదులోని ... అఖిలభారత పద్మశాలి సంఘం మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ...

# క్యూ వి ఎస్ ఇ ఆన్లైన్ ఆప్ తో అప్రమత్తంగా ఉండండి

దాలర్ పేరుతో జరుగుతున్న పెద్ద మోసంపై

ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నం, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో




ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 ( లోకల్ గైడ్ ) : ప్రస్తుతం లి క్యూ వి ఎస్ ఇ ఆన్లైన్ యాప్ అనే పేరుతో ఒక నిషేధిత ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్ ప్రజలను మోసం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీకు వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లో ఇంట్లో కూర్చుని దాలర్లలో సంపాదించండి అంటూ లింక్ పంపుతారు. "రూ. 50,000 పెడితే 15 రోజుల్లో రూ. 1,00,000 అవుతుంది, డబ్బులు దాలర్ రూపంలో వస్తాయి" అని నమ్మిస్తారు. మొదట్లో మీకు రూ. 1000, రూ. 2000 లాభం చూపించి నమ్మిస్తారు. మీరు నమ్మి రూ. 50,000 లేదా లక్షలు పెట్టగానే యాప్ లో బ్యాలెన్స్ పెరుగుతున్నట్లు చూపిస్తారు కానీ, విత్డ్రాలు ఇవ్వరు.. అసలు నిజం ఏమిటి ఇది ఆర్.బి.ఐ,ఎస్ ఇ బి ఐ,అనుమతి లేని పూర్తిగా ఫేక్ ఉ నిషేధిత యాప్ లి ఇందులో పెట్టిన డబ్బులు ఎవరికీ తిరిగి రావు. ఇది ఒక పెద్ద చైన్ స్కాం.ఈ యాప్ తో మోసపోయిన బాధితుల ఫిర్యాదుతో ఈ రోజు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, నిర్వాహకులపై దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.ప్రజలకు పోలీస్ వారి సూచనలు: – అత్యాశకు పోయి ఇలాంటి యాప్ లలో డబ్బులు పెట్టవద్దు.– "తక్కువ పెట్టుబడి – ఎక్కువ లాభం" అంటే అది 100% మోసమే.– ఎవరైనా బాధితులు ఉంటే వెంటనే 1930 కి కాల్ చేయండి లేదా లి డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జి ఓ వి . ఇన్.లిలో ఫిర్యాదు చేయండి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఈ సమాచారాన్ని మీ మిత్రులకు, కుటుంబ సభ్యులకు తెలియజేయగలరు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఇబ్రహీంపట్నం,గా,ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ .

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\